సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
శనివారం • 12 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 168 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad
Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/



ఎన్టీఆర్.. స్ఫూర్తిదాయకం

'ఎన్టీఆర్ బయోపిక్' పై చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి : ఎన్టీఆర్ సినిమా ఎనలేని స్ఫూర్తిని నింపింది. 30ఏళ్ల చరిత్రను 3గంటల్లో చూపారు. తన భావాలతో రాజీపడలేక ఉద్యోగాన్నే ఎన్టీఆర్ వది లేశారు. మద్రాసు వెళ్లి అష్టకష్టాలు పడ్డారు. అయినా మనోధైర్యం కోల్పోలేదు. అచంచల విశ్వాసంతో ముందుకు పోయారు. అనుకున్న లక్ష్యాన్ని సాధిం చారు. తుఫాన్ బీభత్సం నష్టాలను ఎన్టీఆర్ చూశారు. తుపాన్‌లో ఇల్లు కూలకుండా ఉండ డానికి తన భుజం మోపారు, ఆ బాధలను ప్రత్య క్షంగా అనుభ వించారు. రైతులు,పేదల విపత్తు కష్టా లను చిన్ననాడే చూశారు. కాబట్టే సినీనటుడు

మిగతా 2లో



పల్లె బాట దూరం.. భారం

ఈ సంక్రాంతి కాస్ట్‌లీ గురూ.. హైదరాబాద్-విశాఖ విమానం టికెట్ 47 వేలు

కిక్కిరిసిన బస్సులు, రైళ్లు వాటంగా దోచుకుంటున్న ప్రైవేటు

(ప్రత్యేక ప్రతినిధి)

సంక్రాంతి వస్తే చాలు పట్నాలన్నీ ఖాళీ అయిపోతాయి, పల్లెలకు జనం అంతా కట్టకట్టుకుని వాలిపోతారు. ఏడాది పొద్దూ ఉపాధి కోసం నగరాల్లో పనిచేసే వారంతా పెద్ద పండుగ నాలుగు రోజులు తమ వారి మధ్యన, సొంతూరులో హాయిగా గడపాలనుకుంటారు. అందుకోసం ఎంత కష్టమైనా భరిస్తామంటారు, ఎంత వ్యయ ప్రయాసలకైనా ఓరుస్తారు. ఆ బలహీనతే ఆసరాగా చేసుకుని రవాణా వ్యాపారం

మిగతా 2లో



కోస్తాపై మంచు దుప్పటి

పెరుగుతున్న ప్రమాదాలు

విజయవాడ : గత కొన్ని రోజులుగా కోస్తా అంతటా ఉదయం పూట మంచుదుప్పటి పరుచుకుంటోంది. ఉదయం 9 గంటలైనా ఇదే పరిస్థితి ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఎదురవుతోంది. రాష్ట్రం మీదుగా చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారి వెళ్తుండడంతో మంచు కారణంగా వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. శుక్రవారం చిలకలూరిపేట నుంచి ఏలూరు వరకు పలు ప్రాం తాల్లో వాహనాలు నిలిచిపోయాయి. సాధారణంగా జాతీయ రహదారిపై ప్రయాణించే భారీ వాహనాలు, లారీలు ట్రాఫిక్ రద్దీ తక్కువ ఉంటుందన్న ఉద్దేశంతో తెల్లవారు జాము నుంచి ఉదయం 8 గంటలలోపు ప్రయాణిం చాలని భావిస్తారు.

అటువంటి వారికి పొగమంచు పెద్ద అడ్డంకిగా మారుతోంది. కన్నుపొడుచు కున్నా కానరానంతగా పొగమంచు కమ్మేస్తుండడంతో వాహనం నడపడం సవాల్‌గా మారుతోందని వాహన చోదకులు వాపోతున్నారు. లైట్లు వేసుకుని వెళ్తున్నా వంద అడుగు దూరంలోని వాహనం కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పలు పోలీస్ స్టేషన్ల పరిధిలోని జాతీయ రహదారిపై పెట్రోలింగ్ ఏర్పాటు చేశారు. పోలీసులు ఎక్కడికక్కడ వాహనాలు నిలిపి సూచనలు చేస్తున్నారు.



నిజాలు కక్కిస్తారా ?

ఎన్ఐఏ కస్టడీకి నిందితుడు శ్రీనివాసరావు

జగన్‌పై దాడి కేసులో కీలక మలుపు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత జగన్ పై దాడి కేసులో నిందితుడు శ్రీనివాసరావును ఎన్ఐఏ అధికారులు శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. గురువారం రాత్రి శ్రీనివాసరావును విశాఖ పట్నం జైలు నుంచి తీసుకొచ్చిన అధికారులు రాత్రంతా విజయవాడలోని ఓ రహస్య ప్రాంతంలో ఉంచారు. అనంతరం శుక్రవారం ఎన్ఐఏ కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎన్ఐఏ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. జగన్ పై హత్యాయత్నం కేసులో

మిగతా 2లో

జగమే మాయ!



పుట్టింటోళ్లు తరిమేశారు.. కట్టుకున్నోడు వదిలేశాడు...

కొణతాలకు నో ఆప్షన్

టీడీపీలోకి మాజీ మంత్రి

(ప్రత్యేక ప్రతినిధి)

సీనియర్ నేత, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలుగుదేశం పార్టీలోకి వెళ్లబోతారన్న వార్తలు జిల్లా రాజకీయాల్లో గట్టిగా వినిపి స్తున్నాయి. కాంగ్రెస్‌లోనే పుట్టి పెరిగిన కొణతాల కొంతకాలం వైసీపీ లో కొనసాగారు. ఆ పార్టీని వీడి చాన్నాళ్లుగా రాజకీయ వన వాసం చేస్తూ వచ్చిన ఆయన చివరికి తన దారి సైకిల్ దారి అని చెప్పకనే చెబుతున్నారంటున్నారు. నిజానికి ఆయనకు ఇంతకు మించి వేరే గత్యంతరం లేదని కూడా వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. విశాఖ జిల్లా రాజకీయాలలో మూడు దశాబ్దాల అనుబంధం కలిగిన నాయకుడు కొణతాల రామకృష్ణ. మంత్రిగా అయిదేళ్ల పాటు జిల్లా రాజకీయా లను శాసించిన కొణతాల గత కొంత కాలంగా క్రియాశీలక రాజకీ యాలకు దూరంగానే ఉన్నారు. వైఎ స్సార్ రెండవమారు అధికా రంలోకి వచ్చిన సమయంలో అనకాపల్లి నుంచి పోటీ చేసి ఓడి పోయిన కొణతాల మరో మారు మంత్రి కాలేక పోయారు. ఇక, ఆ తరువాత వైఎస్సార్ బతికి ఉంటే ఏం జరిగిదో కానీ, ఆయన మరణా నంతరం వైసీపీలో చేరి అక్కడ కొంత కాలం చురుకుగా వ్యవహరిం చారు. అయితే, 2014 ఎన్నికల సమయంలో విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన వైఎస్ విజయమ్మ ఓటమి వెనక కొణతాల నిర్లక్ష్యం, ఉదాశీనత ఉందన్న కారణంగా వైసీపీ అధినేత జగన్ ఆయన్ని పక్కన పెట్టారు. మొత్తం జిల్లా బాధ్య తలను నెత్తిన పెడితే పార్టీ నిధులను సకాలంలో ఖర్చు చేయకుండా, అభ్యర్థులకు చేర



మిగతా 2లో

ఏప్రిల్ మూడో వారంలో

చంద్రయాన్-2 ప్రయోగం



(ప్రత్యేక ప్రతినిధి)

చంద్రయాన్-2 ప్రయో గాన్ని ఏప్రిల్ చివరి వారంలో నిర్వహించనున్నట్టు ఇస్రో ఛైర్మన్ శివన్ వెల్లడించారు. ఏప్రిల్ చివర వారం వరకూ ప్రయోగం నిర్వహించడం సాధ్యం కాదని ఆయన

మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్

క్లాసిఫైడ్స్

2

విశాఖపట్నం | శనివారం 12-1-2019





ఎన్టీఆర్.. స్ఫూర్తిదాయకం




(మొదటిపేజీ తరువాయి)

కాగానే జోలెపట్టి విరాళాలు సేకరించారు. తానే స్వయంగా విరాళం ఇచ్చి స్ఫూర్తి నింపారు. ప్రభుత్వాలకు, సినీనటులకు, సమాజ సేవకులకు స్ఫూర్తిగా నిలిచారు. తుపాన్లలో బాధితులను ఆదుకోవడం ఎన్టీఆర్ నేర్పిందే. లాంతర్ వెలుగులో చదువుకున్నారు. ఏ విద్యార్థికి ఆ కష్టాలు రాకూడదని ఆకాంక్షించారు. ప్రతి గ్రామానికి విద్యుత్ సరఫరా లక్ష్యం పెట్టుకున్నారు. గుడిసెల్లో నివసించే కుటుంబాల బాధ చూశారు. అందుకే కాంక్రీట్ శ్లాబుతో పేదలకు పక్కాఇళ్ల నిర్మాణం చేపట్టారు ఎన్టీఆర్ జీవితం ప్రతిఒకరికీ స్ఫూర్తిదాయకం. ఎన్టీఆర్ గా బాలక ృష్ణ నటన బ్రహ్మాండంగా ఉంది. ఇతర నటులు, సాంకేతిక వర్గం గొప్పగా చేశారని ప్రశంసలు కురిపించారు. ఇదిలా ఉండగా, ఎన్టీఆర్ చిత్ర కథానాయకుడు బాలకృష్ణ, దర్శకుడు క్రిష్ జాగర్లమూడిని తన నివాసంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనంగా సత్కరించారు. ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబును చిత్ర నటుడు బాలకృష్ణ, దర్శకుడు కిష్ కలుసుకున్నారు. కాగా, గురువారం రాత్రి బెంజిసర్కిల్ లో ఉన్న ట్రెండ్ సెట్ మాల్ లో ఎన్టీఆర్ కథానాయకుడు సినిమాను చిత్ర యూనిట్‌తో కలసి చంద్రబాబు వీక్షించారు. 'ఎన్టీఆర్' సినిమాను తెరకెక్కించి మహానటుడి జీవితాన్ని,త్యాగాన్ని, అకుంఠత కార్యదక్షతను ప్రజలకు అర్థమయ్యేలా చిత్రరూపమిచ్చారని ఆయన అన్నారు.

నిజాలు కక్కిస్తారా ?

(మొదటి పేజీ తరువాయి)

విచారణ జరి పేందుకు నిందితుడిని కస్టడీకి అప్పగించాలని కోరారు. ఈ విషయంలో లోతుగా జరపాల్సిన అవసరం ఉందని వివరించారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. శ్రీనివాసరావును ఈ నెల 25 వరకూ ఎన్ఐఏ కస్టడీకి అప్ప గిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. గతేడాది అక్టోబర్ 25న విశాఖపట్నం ఎయిర్ పోర్టులో శ్రీనివాసరావు కోడికత్తితో జగన్ పై దాడిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో లోతైన గాయం కావడంతో జగన్ హైదరాబాద్ లోని ఓ ఆసు పత్రిలో చికిత్స చేయించుకున్నారు. కాగా, ఈ కేసు విషయంలో ఏపీసర్కార్ ప్రత్యేక దర్యాప్తు కమిటి (సిట్) ను నియమించింది. సిట్ దీనిపై చేసిన విచా రణ నివేదికను కూడా ఈ మధ్యనే విశాఖ నగర పోలీస్ కమిషనర్ మహేష్ కుమార్‌లడ్డా తెలియచేశారు. నిందితుడు శ్రీనివాసరావు కేవలం ప్రచారం కోసమే ఈ రకమైన దాడికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రమేయంతో జరిగే దర్యాప్తుపై తమకు నమ్మకంలేదని జగన్ తరఫున న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ వేసి మరీ వాదనలు వినిపించారు. దాంతో, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు ఈ కేసును అప్పగించారు. ఇపుడు ఏకంగా నిందితుడు శ్రీనివాసరావును కస్టడీకి ఇవ్వడంతో పాత్రధారి వెనక సూత్రధారులు ఎవరు ఉన్నారన్నది కూడా బయటకు వచ్చే అవకాశాలు కచ్చితంగా ఉంటాయని వైసీపీ వర్గాలు భావిస్తున్నారు. ఈ నెల 25 వరకూ ఎన్ఐఏ కస్టడీ ఉన్నందున ఈ కేసు లోతుల్లోకి వెళ్తారని కూడా భావిస్తున్నారు. వైసీపీ నేతలు ఆరోపిస్తున్నట్లుగా ఈ కేసులో విశాఖ విమానాశ్రయం రెస్టారెంట్ యజమానితో పాటు నగరానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి, ఇంకా పలువురుని కూడా ఎన్ఐఏ విచారించే అవకాశాలూ ఉంటాయని అంటున్నారు.



కట్టుకున్నోడు వదిలేశాడు...

(మొదటి పేజీ తరువాయి)

వేయకుండా కొణతాల వ్యవహ రించారన్న ఆగ్రహంతో కూడా జగన్ ఆయన్ని పూర్తిగా దూరం పెట్టారని అంటారు. ఇక కొణతాలకు వైసీపీలో ఎక్కువ గౌరవం ఇస్తే కూడా ఆయన సక్రమంగా వినియోగించుకోలేదని, పొలిటికల్ అడ్వయిజర్స్ కమిటిలో తీసుకున్నా కూడా ఆయన పార్టీ గెలుపునకు తగిన బాధ్యత వహించలేదన్న ఆగ్రహం జగన్‌లో ఇప్పటికీ ఉందంటారు. ఇక, స్వయంగా తన తల్లి ఓటమికి కొణతాల టీడీపీ, బీజేపీ నేతలతో కుమ్మక్కు కావడం ఓ కారణమని జగన్ అనుమానించారని కూడా ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో 2014 ఎన్నికలలో వైసీపీ ఓటమి పాలైన కొద్ది నెలలకే కొణ తాల ఆ పార్టీ నుంచి బయటకురావాల్సివచ్చింది. ఇవన్నీ ఇలా ఉంటే నాటి నుంచి కూడా కొణతాల రాజకీయంగా అంత చురుకుగా లేరు. మరో వైపు ఆయన్ని తిరిగి వైసీపీలోకి తీసుకుందామని ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయ కులతో పాటు, ఎంపీ విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, జగన్ తల్లి విజయమ్మ వంటి వారు ఎంతగా చెప్పినా కూడా కొణతాల విషయంలో జగన్ మనసు మార్చుకోకపోవడంతో ఆ పార్టీలో కొణతాలకు డోర్స్ క్లోజ్ అయిపోయాయి. మరో వైపు జనసేన నుంచి కూడా కొణతాలకు పిలుపు రాకపోవడంతో టీడీపీ తప్ప వేరే ప్రత్యామ్నాయం లేకుండా పోయిందని అంటున్నారు. ఇక, టీడీపీలో కొణతాల చాలాకాలం క్రితమే చేరాల్సిఉందని, అయితే జిల్లాకు చెందిన నాయకులు అడ్డుపడడం వల్లనే అదిఆగిపోయిందని చెబుతారు. అప్పట్లో కొణ తాలను చేర్చుకునే విషయంలో చంద్రబాబు జిల్లా ఎమ్మెల్యేల అభిప్రాయాలను కోరగా ఎనిమిదిమంది ఎమ్మెల్యేలు ఆయన్ని పార్టీలోకి తీసుకోవద్దంటూ సూచించారని తెలుస్తోంది. ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అయితే, ఆయన వల్ల పార్టీకి ఎటువంటి ఉపయోగం కూడా ఉందని అభిప్రాయంగా చెప్పినట్లుగా పేర్కొంటారు. అదే విధంగా మిగిలిన ఎమ్మెల్యేలు, నాయకులు కొణతాల రాకను వ్యతిరేకించంతో బాబు ఆనాడు ప్రతిపాదనను పక్కన పెట్టారని తెలుస్తోంది. ఇక, కొణతాల టీడీపీలో చేరికకు మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ ద్వారా యత్నించినా చివరికి అది ఫలించలేదు, ఇపుడు మరో ప్రయత్నంగా జిల్లాకు చెందిన సీనియర్ మంత్రి అయ్యన్నపాత్రుడు ద్వారా లోకేష్‌తో చెప్పించి చంద్రబాబును ఒప్పించాలనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. దీని కోసం తన వంతుగా జిల్లా మంత్రి అయ్యన్నపాత్రుడు కొణతాలను చేర్చేందుకు బాగానే ప్రయత్నం చేశారు. మరి, చంద్రబాబు ఇపుడు ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ఇదిలా ఉండగా, కొణతాల రామకృష్ణ వ్యవహార శైలి కూడా భిన్నంగా ఉంటుంది, ఆయనకు భేషజాలు ఉన్నాయి. ఆయనకు అలకలు ఎక్కువన్న ప్రచారమూ ఉంది. కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీలో సాఫీగా రాజకీయ జీవితం కొనసాగించిన ఆయన నాయకులే హైకమాండ్‌గా ఉండే వైసీపీలో ఇమడలేక పోయారు. ఇపుడు మరో ప్రాంతీయ పార్టీ టీడీపీలో ఎంతవరకూ ఇమడగలరన్న చర్చ కూడా సాగుతోంది. కాగా, టీడీపీలో చేరికకు కొణతాల అనకాపల్లి ఎంపీ టిక్కెట్ కండిషన్‌గా పెట్టినట్లు చెబుతున్నారు. అయితే, అనుచరులు మాత్రం ఆయన అనకాపల్లి అసెంబ్లీకి పోటీ చేయాలంటున్నారు. మరో వైపు ఇదే అనకాపల్లి ఎంపీ టిక్కెట్ మీద జిల్లాకు చెందిన మంత్రి అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ కన్ను ఉంది. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేయాలనుకుంటున్నారు. ఇక, కొణతాల అనుచరుల్లో కొంతమంది టీడీపీలో చేరికకు ఇప్పటికీ అంగీకరించడంలేదని కూడా ప్రచారం సాగుతోంది. కొణతాల సైతం తాను ఏ పార్టీలో చేరేది పండుగ తరవాత చెబుతానంటూనే తన రాజకీయ ప్రయత్నాలు తాను చేసుకుంటూండడం గమనార్హం. మొత్తం మీద చూసుకుంటే ఈ సీనియర్ రాజకీయ నాయకుని ముందు ఉన్న ఏకైక ప్రత్యామ్నాయం తెలుగుదేశం. మరి, ఆ పార్టీలో ఆయన ఎపుడు చేరుతారు, ఏ విధంగా ఆయన రాజకీయ ప్రస్థానం సాగుతుందన్నది రాజకీయ వెండి తెర మీదకు చూడాల్సిందే.

చంద్రయాన్-2 ప్రయోగం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ముందు అనుకున్న ప్రకారం జనవరి లేదా ఫిబ్రవరిలో ప్రయోగం నిర్వహించాలని భావించారు. అయితే, కొన్ని రకాల పరీక్షలు మిగిలి ఉన్నందున మార్చి-ఏప్రిల్లో చంద్రయాన్-2 ప్రయోగం నిర్వహించలేమని అన్నారు. ఇవన్నీ పూర్తిచేసి ఏప్రిల్ చివరి వారంలోనే ప్రయోగించడానికి అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నామని తెలిపారు. గత రెండేళ్లుగా చంద్రయాన్-2 ప్రయోగం వాయిదా పడుతూ వస్తోంది. చంద్రయాన్-1 ప్రయోగం నిర్వహించిన వెంటనే రెండో ప్రయోగానికి సన్నాహాలు మొదలయ్యాయి. అయినా తొలి దశ పూర్తయి దశాబ్దం గడిచినా రెండో ప్రయోగం ఇంకా పూర్తికాలేదు. దీన్ని తొలుత 2017 జనవరి తొలి వారంలోనే ప్రయోగించాలని భావించినా కుదరలేదు. దీంతో 2018కి వాయిదా పడింది. అయినా సాధ్యం కాకపోవడంతో 2019 ఏప్రిల్‌లో ప్రయోగం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. చంద్రయాన్-2 ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయి.. అన్ని పూర్తిచేసి ఏప్రిల్ చివరి వారంలో ప్రయోగిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం రష్యా అంతరిక్ష పరిశోధన సంస్థతో కలిసి ఇస్రో పనిచేస్తోంది. భారత్ తయారు చేసిన లునార్ అర్బిటర్, రోవర్‌తోపాటు రష్యాకు చెందిన లాండర్‌నూ రాకెట్ ద్వారా చంద్రుడిపైకి పంపుతారు. దీని ద్వారా వివిధ రకాల సాంకేతిక పరిజ్ఞానం, కొత్త ప్రయోగాలకు అవకాశం ఏర్పడుతోందని ఇస్రో భావిస్తోంది. జీఎస్ఎల్వీ ద్వారా ఇస్రో పంపిన రోవర్ చంద్రుని ఉపరితలంపై దిగి అక్కడి మట్టి, రాళ్ల నమూనాలను సేకరించి అక్కడే రసాయన విశ్లేషణ చేస్తుంది. ఈ సమాచారం చంద్రయాన్-2 ద్వారా భూమికి చేరుతుంది. చంద్రుడి అధ్యయనానికి ఇస్రో పంపిన తొలి మానవ రహిత నౌక చంద్రయాన్-1. దీనిని 2008 అక్టోబరు 24న పీఎస్ఎల్వీ ద్వారా దీనిని ప్రయోగించారు. సుమారు 1304 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం రిమోట్ సాయంతో పనిచేస్తుంది.

జీఎస్టీపై గందరగోళం కాంగ్రెస్ వల్లే తొలగింది

న్యూఢిల్లీ: ఏడాదిన్నర క్రితం వస్తు, సేవల పన్నును అమల్లోకి తెచ్చిన తర్వాత నుంచి జీఎస్టీలో ఎన్నో మార్పులు చేర్పులు జరిగాయి. ప్రతి జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనూ వస్తువులపై పన్ను తగ్గింపు, మినహాయింపులు వంటివి తీసుకొస్తోంది కేంద్ర ప్రభుత్వం. గురువారం జరిగిన సమావేశంలోనూ చిరు వ్యాపారులకు ఊరట కలిగించేలా వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)లో కొన్ని మినహాయింపుల కల్పించింది. వస్తు, సేవల పన్ను విధింపునకు ప్రాతిపదికగా తీసుకునే వ్యాపారుల వార్షిక టర్నోవర్‌ను రూ. 40లక్షలకు పెంచింది. అయితే ఈ మార్పులన్నీ తమ పార్టీ వల్లే జరిగాయని కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం అన్నారు. జీఎస్టీ అమలుతో ప్రభుత్వం స ృష్టించిన గందరగోళాన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల మంత్రులే తొలగించారని ట్విటర్ వేదికగా ఆయన చెప్పుకొచ్చారు. 'ప్రభుత్వం స ృష్టించిన గందరగోళాన్ని జీఎస్టీ మండలి తొలగిస్తూ వస్తోంది.

ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న
శ్రీవేంకటేశ్వర థియేటర్



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పట్టణంలో స్టేషన్‌రోడ్డులో గల శ్రీవేంకటేశ్వర థియేటర్‌ను శుక్రవారం ఉదయం రిబ్బన్ కటింగు చేసి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పునఃప్రారంభించారు. థియేటర్ స్క్రీన్, ఛైర్లును, ఆధునిక హంగులతో రూపొందించారని ఆయన అన్నారు. ప్రేక్షకులతో కలిసి వినయ, విధేయ రామ అనే చిత్రాన్ని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కాసేపు వీక్షించారు. ఈ కార్యక్రమంలో థియేటర్ యజమానులు మళ్ల వెంకటరావు, కోరిబిల్లి కాంతారావు, టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, సిదిరెడ్డి శ్రీనివాసరావు, గోల్డ్‌వాసు తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై నోరు పారేసుకున్న టీచర్ సస్పెండ్

భోపాల్ : నోటి దురుసుతో ఓ ప్రభుత్వ టీచర్ చిక్కుల్లో పడ్డాడు. ఏకంగా ముఖ్యమంత్రిపైనే విమర్శలు చేసి సస్పెండ్ అయ్యాడు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ సమీపంలో ముఖేష్ తివారీ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. కొద్దిరోజుల క్రితం ఓ సమావేశంలో పాల్గొని మాట్లాడాడు. గత 14 ఏళ్లు బీజేపీ అధికారంలో ఉంది.. అయినా చాలా సమస్యలు ఉన్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. వీళ్లేం చేస్తారో చూద్దామన్నారు. తివారీ అక్కడితో విమర్శలను ఆపలేదు. మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్.. ప్రస్తుత ముఖ్యమంత్రి కమల్‌నాథ్ ఇద్దరూ దొంగలే అంటూ వ్యాఖ్యానించారు. తివారీ మాట్లాడిన ప్రసంగాన్ని ఎవరో వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టగా.. అది వైరల్‌గా మారింది. కాంగ్రెస్ నేతలు ఈ వీడియోను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇలా ముఖ్యమంత్రిపై నోరు పారేసుకుంటాడా అంటూ విమర్శలొచ్చాయి. విమర్శలు రావడంతో ముఖేష్ తివారీపై చర్యలు తీసుకున్నారు.

బహుదూరం.. భారం

(మొదటిపేజీ తరువాయి)

శృతి మించిపోతోంది. దాంతో ప్రతీ ఏటా సంక్రాంతి అతి ఖరీదుగా మారిపోతోంది. సీమాంధ్రకు చెందిన అతి పెద్ద జనాభా హైదరాబాద్‌లో ఉంటున్న సంగతి విధితమే. పండుగ వేళ తమ సొంతూళ్లకు రావాలంటే వేలల్లో వాహనాలకు పోస్తే తప్ప రాలేని దుస్థితి దాపురిస్తోంది. దీంతో, సంక్రాంతి సరదా ఆదిలోనే నీరుకారిపోతోంది. ఎన్ని బస్సులు ఆర్టీసీ వేసినా, మరెన్ని రైళ్లను ప్రత్యేకంగా నడిపినా లక్షల్లో జనాభా ఆ వైపు నుంచి ఈ వైపునకు తరలివస్తున్న నేపథ్యంలో అవి ఏ మూలకూ సరిపోవడంలేదు. జనకుంభమేళగా భావించే సంక్రాంతికి సరిపడా రవాణా సదుపాయాలను మెరుగుపరచడంతో ఏ ఏటికి ఏ ఏడు ప్రభుత్వాలు విఫలమవుతూంటే, మరో వైపు ప్రైవేటు రవాణా రంగం లూటీ చేస్తోంది. జనాల్ని ఎక్కడికక్కడ కూరేసి మరీ రద్దీతో నడుపుతున్న ప్రైవేటు బస్సులు చార్జీలు మాత్రం వీరబాదుడు బాదేస్తున్నాయి. భార్యాబిడ్డలతో అవస్థలు పడి వేలు పోసి మరీ ఆ బస్సులెక్కినా క్షేమంగా గమ్యానికి చేరుస్తారన్న నమ్మకం మాత్రం లేదు. పూర్తిగా వ్యాపారాత్మకంగా రవాణా రంగాన్ని వాడుకుంటూ పండుగ నుంచి ఎంత వీలైతే అంత అన్నట్లుగా పిండుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో పండుగ సెలవులు మొదలయ్యాయి. ఏపీలో ఈ నెల 12 నుంచి పండుగ సెలవులు ప్రకటిస్తే, తెలంగాణాలో గురువారం నుంచే సెలవులు ఇచ్చేశారు. దాంతో, ఎక్కడ లేని రద్దీ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో సంక్రాంతి రద్దీ ఆర్టీసీ బస్సులు, రైళ్లనే కాదు.. విమానాలను సైతం తాకింది. అన్ని ప్రధాన రైళ్లలో టికెట్ బుకింగ్‌లను నిలిపివేయడంతో అప్పటికప్పుడు బయలుదేరేందుకు 'ఫ్లైట్ జర్నీ' చేయాలనుకుంటున్న ప్రయాణికులకు పెరిగిన చార్జీలు చూడగానే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విశాఖకు వెళ్లేందుకు విమాన చార్జీ రూ.5వేల వరకు ఉంటుంది. కానీ ఈ నెల 12వ తేదీన ఆ ధర ఏకంగా రూ.18 వేల నుంచి రూ.47 వేలకు పెరిగింది. ఒక్కో ఎయిర్‌లైన్స్ చార్జీలు ఒక్కోవిధంగా ఉన్నాయి. అదేరోజు హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు థాయ్ ఎయిర్‌లైన్స్ చార్జీలు రూ.16,773 మాత్రమే ఉండడం గమనార్హం. న్యూఢిల్లీకి రూ.8,145 నుంచి రూ.9,191 వరకు ఫ్లైట్ చార్జీ ఉంది. ఇలా ఒక్కసారిగా విమానచార్జీలను పెంచేయడం దారుణమని అంటున్నా ఎవరూ అదుపుచేయలేని పరిస్థితి ఇది. న్యూఢిల్లీ, ముంబై, బెంగళూరు, సింగపూర్, మలేసియా, బ్యాంకాక్ తదితర నగరాల కంటే విశాఖ, విజయవాడ, రాజమండ్రి వంటి నగరాల చార్జీలు అధికంగా ఉండడం గమనార్హం. ప్రయాణికుల డిమాండ్ మేరకు ఈ చార్జీలు మరింత పెరిగే అవకాశముంది. ఒకవైపు ప్రైవేట్ బస్సులు రెట్టింపు చార్జీలతో ప్రయాణికులను నిలువుదోపిడీ చేస్తున్నాయి. మరోవైపు ఆర్టీసీ బస్సుల్లోనూ చార్జీలను 50 శాతం పెంచారు. 'సువిధ' పేరుతో నడుపుతున్న రైళ్లు సైతం విమాన చార్జీల్లా పెరిగిపోతున్నాయి. మొత్తంగా నగరవాసులకు సంక్రాంతి సంబరాలు ప్రయాణాల్లోనే ఆవిరవుతున్నాయి. ఇంటిల్లిపాదీ కలిసి సొంత ఊరుకు వెళ్లి వచ్చేందుకు ఆయా రవాణా సదుపాయాల మేరకు రూ.వేలల్లో సమర్పించుకోవాల్సి వస్తోంది.

ఇకనలుగురు కుటుంబ సభ్యులు కలిసి పొరపాటున విమానంలో వెళ్లాలని కోరుకుంటే రూ.లక్షలు ధారపోయల్సిందే. ఇక, హైదరాబాద్ నుంచి ఆంధ్రకు వస్తున్న రైళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. ఏసీ, నాన్‌ఏసీ బోగీల్లో రిజర్వేషన్లు లభించనివారు జనరల్ బోగీల్లో వెళ్లారు. దీంతో ఒంటికాలిపై నిలుచుని ప్రయాణం చేయవలసి వచ్చింది. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో నిండిపోయాయి. గురువారం ఒక్క రోజులోనే రెండు లక్షల మంది రైళ్లలో ప్రయాణంచేశారు. రానున్న మూడు రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందంటున్నారు. అలాగే, హైదరాబాద్ నుంచి విశాఖకు బస్సుల్లో వచ్చే వారితో మహాత్మాగాంధీ, జూబ్లీ బస్‌స్టేషన్లతో పాటు, చాలా ప్రాంతాలు జన సముద్రాన్ని తలపించాయి.

ప్రత్యేక బస్సుల్లో సాధారణ చార్జీలపై 50 శాతం అదనంగా విధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ప్రైవేట్ ఆపరేటర్లు ఒకటికి రెండు రెట్ల చార్జీలతో సంక్రాంతి దోపిడీకి తెరలేపారు. ఈ మొత్తం సంక్రాంతి దోపిడీ వందల కోట్లలో ఉంటుందని అంటున్నారు. కానీ, పల్లెకు పోదాం. పండుగ చేసుకుందామన్న సామాన్యుడి ఆశను ఈ విధంగా సొమ్ము చేసుకోవడం పట్ల మాత్రం సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

'బాబు పదవీ కాలం 125 రోజులే...!

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని మరోసారి విరుచుకుపడ్డారు. విజయవాడలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిప్పులు చెరిగారు. తమ అధినేత జగన్ పాదయాత్రను అడ్డుకోడానికి చంద్రబాబు ప్రయత్నించారని ఆరోపించారు. అయినా, జగన్ ప్రజాసంకల్ప యాత్రకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారని నాని వ్యాఖ్యానించారు. గతంలోనూ దివంగత సీఎం రాజశేఖరరెడ్డిపై కూడా తన సొంత మీడియాతో చంద్రబాబు తప్పుడు ప్రచారం చేయించారని మండిపడ్డారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు 48 లక్షల ఇళ్లు నిర్మించి, పేద పిల్లలకు ఫీజు రియంబర్స్ మెంట్ పథకం ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందని పేర్కొన్నారు. ఆయన వారసుడిగా జగన్ అధికారంలోకి వస్తే అడ్డుకోలేమన్న భయంతోనే తన భజన పత్రికలతో చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేయించారని ధ్వజమెత్తారు. వైసీపీ అధినేత గతంలో బెయిల్ కోసం సోనియా గాంధీ కాళ్లు పట్టుకున్నారనీ, నేడు కేసుల మాఫీ కోసం మోదీకి మోకరిల్లారని ఫిరాయింపు ఎమ్మెల్యేల ద్వారా చెప్పిస్తున్నారని దుయ్యబట్టారు. స్వయంగా పిల్లనిచ్చిన మామే తన నోటితో చంద్రబాబును మించిన అవినీతి చక్రవర్తి ఎవరూ లేరని వెల్లడించినట్టు పేర్కొన్నారు. మాటతప్పని, మడమతిప్పని నేతగా జగన్మోహన్ రెడ్డి నిలిచిపోతారని, ఒక్కసారి అవకాశం ఇస్తే బతికున్నంత కాలం ముఖ్యమంత్రి ప్రజల ఆశీస్సులతో ఉంటారని అన్నారు. మొన్నటికి మొన్న తెలంగాణ ఎన్నికల్లో జనం సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి మిగిలి ఉన్నది ఇక అక్షరాలా 125 రోజులేనని నాని అన్నారు. పదవి నుంచి దిగిపోయే ముందు మంచి పనులు చేయడానికి ప్రయత్నించాలని సూచించారు.

ఓసీ రిజర్వేషన్ బీసీలకు అన్యాయం
దళితసేన వెల్లడి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈబీసీ రిజర్వేషన్ ఎన్నికల జిమ్మిక్కు తప్ప పాలకులు చిత్తశుద్ధితో తీసుకొన్న నిర్ణయం కాదని దళితసేన ఏపీ స్టేట్ అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు అన్నారు. జనాభాలో 15శాతం ఉన్న ఓసీలకు 10శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తెచ్చిన ప్రభుత్వం 52% ఉన్న బీసీలకు 27% కల్పించడం దారుణమన్నారు. రాజ్యాంగంలో డాక్టర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ప్రాధాన్యత ఆర్థిక ప్రాతిపదిక కాదని, సామాజిక వ్యత్యాసాలే ముఖ్యమని తెలుసుకోవా లన్నారు. ఎస్సీఎస్టీలకు రెండు లక్షలు, బీసీలకు 5లక్షలు ఆర్థిక మినహాయింపు ఇస్తూ ఓసీలకు 8 లక్షలు మినహాయింపు ఇవ్వడం ఎస్సీ ఎస్టీలను చిన్న చూపు చూడడమేనని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాల వినియోగంలో అన్యాయం జరుగుతోందన్నారు. ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు ముఖ్యమైన స్థానాల్లో 2శాతంకూడా అమలు కావడం లేదన్నారు. 50% జనరల్ గా రిక్రూట్ చేయబడుతున్న ఉద్యోగాల్లో ఓసీలు 95% ఉద్యోగాలు పొందుతున్నా రన్నారు. న్యాయ వ్యవస్థలో జడ్జీల యొక్క నియా మకంలో కమ్మ సామాజిక వర్గంలో 6, రెడ్డి-1, బ్రాహ్మణ-1, మిగిలిన ఎస్సీఎస్టీలు 1,1,1గా జరుగుతున్నా యన్నారు. 98% ఓసీ వర్గాల రిజర్వేషన్ పొందుతున్నట్టుగా రుజువు అవుతోంది. పాలకులు జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ ఉపాధి కల్పించే విధంగా చట్టంతేగలిగితే సమన్యాయం జరుగుతుందని, ప్రైవేట్ సెక్టార్‌లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో దళితసేన రాష్ట్ర అధ్యక్షులు నక్కెళ్ల నాగమణి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చింతాడ సూర్యం, సిటీ అధ్యక్షులు గొల్లమాల అప్పారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపూడి సీతారాం, పుచ్చా కామేశ్వరరావు, చింతాల మల్లికార్జునరావు, రాజాన సరస్వతి, బి.జ్యోతి, కాకర నరసింగరావు, అరవిందు, సుబ్బలక్ష్మి, వాణి, కె నాని తదితరులు పాల్గొన్నారు.

విశాఖ-అరకు ప్రత్యేక రైలు కొనసాగింపు

విశాఖపట్నం, న్యూస్ లీడర్, విశాఖపట్నం-అరకు ప్రత్యేక రైలును ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా ఈ నెల 27 వరకూ పొడిగిస్తున్నట్లుగా ఈస్టుకోస్టు రైల్వే అధికారులు తెలియచేశారు. 08517 నంబర్ కలిగిన ఈ ప్రత్యేక రైలును ఈ నెల 16 నుంచి 29 వరకూ, అలాగే, 26, 27 తేదీలలో నడుపుతున్నట్లుగా వివరించారు. ఇక, రిటర్న్ ట్రైన్ 08516 ను ఈ నెల 16 నుంచి 20 వరకూ, అలాగే, 26, 27 తేదీలలో నడుపుతున్నట్లుగా వివరించారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చంద్రబాబు హయాంలో కార్మికులు సంతృప్తిగా లేరు

- ఐదేళ్లగా ఉద్యోగ,కార్మికులకు తీరని అన్యాయం
- పెండింగ్‌లోనే 010 పద్దు,కనీసవేతనాలు, పీఆర్సీ,ఐఆర్
- జగన్ అధికారంలోకి రాగానే వెంటనే సమస్యలు పరిష్కారం
- వైసీపీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వామనరావు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చాక ఉద్యోగ, కార్మిక, ఏ రంగంలో వారికి కూడా తగిన న్యాయం జరగలేదని, నిరంకుశ పోకడలతో, కార్మిక వ్యతిరేక విధానాలతోనే తన పాలన కొనసాగిస్తున్నారని వైఎస్ఆర్‌సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వి.వామనరావు అన్నారు. యూనియన్ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు ఐదేళ్లుగా పోరాటాలు సాగించడమే తప్ప, ఇంతవరకు ప్రభుత్వం ఆయా డిమాండ్లు పరిష్కరించకపోవడం విచాకరమన్నారు. 11వ పీఆర్సీ కమిటీ ఆలస్యం అవుతోందని, అయినప్పటికీ ఐఆర్ కూడా ప్రకటించలేదన్నారు. 2018లో రాష్ట్ర ప్రభుత్వం డీఏ ప్రకటించాలని, ఇప్పటికే మూడు డీఏలు ఇవాల్సి వుందన్నారు. వివిధ సంఘాలు డిమాండ్ మేరకు కనీస వేతనాలు కూడా కార్మికులకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.జీవీఎంసీ, విజయవాడ కార్పోరేషన్‌లో 010 పద్దు అమలు చేయడం లేదన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల జీతాలు అందించేందుకు వీలుగా, దీన్ని అమల్లోకి తెచ్చినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం దీన్ని అమలు చేయడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని చంద్రబాబు తన ప్రచార కార్యక్రమం కోసం ఖర్చుచేయడం గమనార్హమన్నారు. కార్మికుల సంక్షేమ నిధులను " చంద్రన్న భీమా పథకం కలర్ వేయడం అన్యాయమన్నారు. తద్వారా కార్మికులకు చంద్రబాబు మోసగించారన్నారు. వెలుగు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, డీఆర్‌డీఏ , డుమా పీల్డ్ అసిస్టెంట్‌లు ఇలా అన్ని విభాగాల్లోను కార్మికులు,ఉద్యోగులు చంద్రబాబు హయాంలో అష్టకష్టాలు పడుతున్నారని వామనరావు వాపోయారు. ఆటో డ్రైవర్లు రాష్ట్రంలో లక్షలాది మంది వుంటే రోడ్డు టాక్స్ తీయాలని చాలా కాలంగా అడుగుతున్నప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. దీని ద్వారా లక్షలాది మంది ఆటో కార్మికులు అవస్థలు పడుతున్నారన్నారు. హెల్త్‌కార్డులు, రియాంబర్స్‌మెంట్‌పై కూడా లేవన్నారు. ఈ నేపథ్యంలో కార్మిక , ఉద్యోగ లోకం చంద్రబాబు వైఖరిపై మండి పడుతున్నాయన్నారు.ప్రధాన ప్రతిపక్షంగా వైసీపీ ట్రేడ్ యూనియన్ కార్మిక, ఉద్యోగుల పక్షాన నిలుస్తోందన్నారు. ఎన్నికల మేన్‌ఫేస్టో లో కూడా వీటిని పొందుపరి చను న్నట్టు తెలిపారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే కార్మిక, ఉద్యోగుల సమస్యలపై దృష్టిసారించనున్నట్టు తెలిపారు. ఏడు రోజుల్లోనే సీపీఎస్ విధానం రద్దుచేయడంతో పాటు అడగకుండానే డీఏ జనవరి , జూలైలో ప్రకటించనున్నట్టు తెలిపారు. పీఆర్సీ ఐఆర్‌తో సంబం ధం లేకుండా ప్రక టించనున్నట్టు తెలిపారు. విశాఖ, విజయవాడలో 010 పద్దు అమల్లోకి వచ్చేలా నెల రోజులల్లో ప్రకటించనున్నట్టు తెలిపారు.

ఆటో డ్రైవర్‌కు ఇబ్బందులు లేకుండా రోడ్ టాక్స్ రద్దు పరచనున్నట్టు తెలిపారు. కనీస వేతనం వెంటనే అమల్లోకి తేవడంతోపాటు, మధ్యాహ్న భోజన పథకం, వెలుగు, డీఆర్‌డీఏ, డుమా ఫీల్డ్ అసిస్టెంట్‌లు సమస్యలు పరిష్కరించడం జరుగుతుం దని, కార్మిక సంక్షేమ నిధి పక్కపట్టకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలి పారు.కార్మిక శాఖ పర్యవేక్షణ బాధ్యత వుండేలా చర్యలుతీసుకోనున్నట్టు తెలి పారు. కార్మికులు, ఉద్యోగులు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని బలపరిచి, రానున్న ఎన్నికల్లో అధికారంలోకి తేవాలని, తద్వారా అందరి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా దోహదపడాలని వామనరావు పిలుపునిచ్చారు. జగన్ నేతృత్వంలోనే త్వరలో రాష్ట్రంలో రాజన్న రాజ్యం రాబోతున్నదన్నారు.

పౌర సమితి ఏర్పాటు చేస్తాం

- జనసేనతోనే వామపక్షాల పయనం
- కేంద్రంలో ఏఫ్రంట్‌తోనూ కలవం
- టీడీపీపై ప్రజలకు విశ్వాసంలేదు
- సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వామపక్షాలు ,జనసేన కలిసి పోటీచేసేందుకు సమాయత్తమవు తున్నామని ప్రజలంతా తమను ఆదరించాలని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.మధు తెలిపారు. శుక్రవారం సీపీఎం నగర కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన లోవున్న టీడీపీ పాలనతో ప్రజలు విసిగిచెందారని రానున్న కాలంలో కొత్త వరవడితో కూడిన రాజకీయ నేతలను ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో జనసేన వామపక్షపార్టీల గెలుపు తధ్యమన్నారు. విశాఖపట్నం సమస్యలు డీసీఐ ప్రైవేటీకరణ, స్టీల్‌మార్చ్, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరంచేయడంపై పోరాటాలు చేసిన ఘనత వామపక్షాలదేనన్నారు. విశాఖలో ఇరవైవేల కోట్ల భూ కుంభకోణం టీడీపీ హయాంలో జరిగిందన్నారు. పౌరసమితి ఏర్పాటుచేసి నివాసప్రాంతాల్లో బారీ కార్యక్రమాలునిర్వహించి ప్రజల్ని చైతన్యపరుస్తామన్నారు. అనకాపల్లి బెల్లం కిలో రూ.36లు వుంటే చంద్రన్న సంక్రాంతి కానుకను గుజరాత్ నుంచి రూ.49 కి కొనుగోలు చేయడం, టీటీడీకి పంచదారను బెంగుళూరు నుంచి దిగుమతి చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా వున్న 29చక్కర కర్మాగారాలను మూతపడేలా చేయడం దారుణమన్నారు. చెరుకు రైతులకు ఉచితవిద్యుత్ అందివ్వాలన్నారు. సింగపూర్ మంత్రి ఈశ్వరన్ వస్తే ఒప్పందాలు కుదుర్చుకోవడం అభివృద్ధి అనడం ఎంతవరకూ సబబుఅన్నారు.వలసలు ఆపాలి, రైతులను ఆదుకోవాలి ఇలాంటి పరిపాలన అందించినపుడే అభివృద్ధి జరిగినట్లవుతుం దన్నారు. టీడీపీతో వామపక్షాలు కలసే ప్రసక్తే లేదన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సిహెచ్ నర్సింగరావు, నగర కార్యదర్శి బి గంగారావ్ పాల్గొన్నారు.

విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఉద్యోగ సంఘనేత రామచంద్రరావు



మాట్లాడుతున్న రామచంద్రరావు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విశ్రాంతబ్యాంకు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె రామచంద్రరావు తెలిపారు. శుక్రవారం తమ డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ ఆల్‌ఇండియా బ్యాంకు రిటైర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విశాఖ ఆద్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులకు కుటుంబ ఫెన్షన్ విదానం అమలు చేయాలన్నారు. 2002 సం.లో పదవి విరమణ చేసినవారందరికీ వందశాతం కరువుభత్యం ఇవ్వాలన్నారు. స్పెషల్ ఎలివన్సు పరిణలోకి తీసుకోవాలన్నారు. ఉద్యోగుల కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని అంశాలను అమలుచేయాలన్నారు. ఈకార్యక్రమంలో జెపి శర్మ,ఎస్ఎన్ సాహూ, ప్రభాకర్, జి వసుదేవమూర్తి అధికసంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 28 నుంచి బీచ్ వాలీబాల్ పోటీలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విశాఖ వేదికగా అంతర్జాతీయ బీచ్ వాలీబాల్ పోటీలు విశాఖలో నిర్వహించడం గర్వకారణమని పశ్చిమనియోజకవర్గం ఎంఎల్ఏ, ఏపీ వాలీబాల్‌అసోసియేషన్ అధ్యక్షుడు పి గణబాబు తెలిపారు. లీజర్‌స్పోర్ట్సు మేనేజ్‌మెంట్ ఆద్వర్యంలో నిర్వహించతలపెట్టిన క్రీడాపోటీల వివరాలను తెలుపుతూ స్థానికహోటల్లో శుక్రవారం మీడియాసమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరల్డ్ టూర్ కార్యక్రమంగా గత 10సంవత్సరాలుగా వివిద దేశాల్లో బీచ్ వాలీబాల్ క్రీడలు నర్వహిస్తున్నారన్నారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 3 వరకూ నాలుగు రోజుల పాటు విశాఖ రామకృష్ణబీచ్ లోపోటీలు జరుగు తా యన్నారు. కలకత్తాకు చెందిన లీజర్‌స్పోర్ట్సుమేనేజ్‌మెంట్‌తో కలిసి వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీవీఎంసీ కమీషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ ఆస్ట్రేలియా వంటి పా శ్చాత్య దేశాలలో వుండే సాంప్రదాయాన్ని మన విశాఖకు తీసుకురావడం అభినందనీ యమన్నారు. విశాఖనగరానికి అంతర్జాతీయ ఖ్యాతిరావడానికి ఈపోటీలు మరింత దోహదపడతాయన్నారు. ప్రజలంతా సహకరించాలని కోరా రు.ఈ కార్యక్రమంలో లీజర్‌స్పోర్ట్సు మేనేజ్‌మెంట్ ప్రతినిది ఎస్ ఎస్ దాస్ గుప్తా, రామప్తాసింగ్ జాకీర్, ఎ రామన్నారావు, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

13నుంచి ఏరోస్పోర్ట్సు ఫెస్టివల్

ఉత్తరాంధ్రకు పర్యాటకులు తరలిరావాలి
సీతంపేట ఐటీడిఏ పీవో శివశంకర్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: శ్రీకాకుళం జిల్లా సీతంపేట సమీకృత గిరిజనా భివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ఈనెల 13నుంచి 15 వరకూ జరగబోయే ఏరో స్పోర్ట్సు ఫెస్టివల్‌కు ఉత్తరాంధ్రతో పాటు దేశీయంగా వున్న పర్యాటకులంతా రావాలని సీతంపేట ఐటీడీవో ప్రోజెక్టు ఆఫీసర్ ఎల్ శివశంకర్ తెలిపారు. శుక్రవారం ఫెస్టివల్ ప్రచారంలో బాగంగా విశాఖపట్నం కలెక్టర్ సమావేశ మందిరంలో ఉత్సవబ్రోచర్ ఆవిష్కరణ చేసి మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకంగా అభివృద్ధి సాదిం చాలనే ఉద్దేశ్యంతో సీతంపేట వంటి గిరిజన ప్రాంతంలో ఉత్సవం ఏర్పాటు చేశామన్నారు. మూడురోజుల పాటు జరిగే ఉత్సవంలో వివిదరకాల ఈవెం ట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పదిహేను మంది పైలెట్లు, నలబై మంది సహాయక సిబ్బంది పాల్గొం టారన్నారు. పారమోటరింగ్ రూ.1000, పవర్డ్ హ్యాంగ్ గ్లైడర్ రూ.1500,హాట్ ఎయిర్ బెలూన్ రూ.500, పారాసెయిలిం గ్ రూ.200,గా సామాన్య మద్యతరగతి ప్రజలకు అందుబాటులో ధరలు నిర్ణయిం చామన్నారు. పర్యాటకులంతా తరలివచ్చి ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. ఈకార్యక్రమంలో విశాఖ జాయింట్ కల్టెర్ సృజన, జీవీఎంసీ కమీష నర్ హరినారాయణన్, పర్యాటక శాఖ ఆర్‌డీ రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.



భోగిమంటలతో టీడీపీ నేతల నిరసన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రైల్వేజోన్ విషయంలో కేంద్రం తీరుకు నిరసగా విశాఖలో టీడీపీ నేతలు నిరసనకు దిగారు. రైల్వే డీఆర్ఎం ఆఫీసు ఎదుట భోగిమంటలు వేసి ఆందోళన చేపట్టారు. మంత్రి గంటా శ్రీనివాసరావు, టీడీపీ నేతలు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీపై కేంద్రం కక్షసాధింపు చర్య సరికాదన్నారు. విశాఖకు అన్ని అరతలు ఉన్నా రైల్వేజోన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. విభజన చట్టంలోని అన్ని హామీలు అమలు చేయాలని మంత్రి గంటా డిమాండ్ చేశారు.

13న సంక్రాంతి ముగ్గుల పోటీలు

జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉషాకిరణ్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : సంక్రాంతి పండగ సందర్భంగా జనసేన పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తన నివాసంలో గురువారం విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటుచేసి ఆమె వివరాలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీ ఆదివారం ఉదయం అక్కయ్యపాలెం 80 అడుగుల రహదారి సెంట్రల్ స్కూల్ పక్కన మధ్యాహ్నం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం 1.30 నుండి పోటీలు జరుగుతాయని, బహుమతుల ప్రధానం మధ్యాహ్నం 3 గంటలకు ప్రముఖుల చేతులు మీదుగా అందచేయడం జరుగుతుందన్నారు. విజేతలుగా నిలిచినవారికి ప్రథమ బహుమతిగా కేజీ వెండి, రెండో బహుమతిగా గోల్డ్ చైన్, మూడో బహుమతిగా 32 ఇంచెస్ టీవీ, 15 కన్సలేషన్ బహుమతులు అందచేయనున్నట్టు తెలిపారు. మన సంస్కృతి,సాంప్రదాయం మరింత ఆదరణ పొందే విధంగా, సంక్రాంతి పండగ విశిష్టత చాటిచెప్పేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా హిందువుల పండగల్లో సంక్రాంతికి అత్యంత విశేషం వుందన్నారు. భోగీ ముగ్గులు ప్రతీతి అన్నారు. దేశ,విదేశాలకుచెందిన మన సంస్కృతిని ప్రశంసిస్తుంటారని అన్నారు. అయితే మన దేశంలో పాశ్చాత్య పోకడలు పెరిగిన నేపథ్యంలో మన సాంప్రదాయానికి రానురాను ఆదరణ తగ్గుతోందన్నారు. ఈ నేపథ్యంలో మన విశిష్టత చాటిచెప్పే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.మన విశాఖ నగరంలో ఎంతో అందమైన ముగ్గులు వేయగల సమర్థులున్నారని, వారిలో ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ పోటీలు దోహదపడతాయన్నారు. రంగు రంగుల ముగ్గుల మధ్య ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని, పండగ ఎంతో సంతోషంగా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ఉషాకిరణ్ ఆకాంక్షించారు. ఈ పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

శ్రీదుర్గాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



మధురవాడ, న్యూస్‌లీడర్ : జివిఎంసి నాలుగో వార్డు పరిధి చంద్రంపాలెం జాతరగట్టు పై ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ ,శ్రీ షిర్డీ సాయినాధ సహిత శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో విలంభినామ సంవత్సరం పుష్య మాసం శుక్రవారం , ఉదయం నుండి అమ్మవారి ఆలయంలో యధావిధిగా గోత్ర నామాలతో పూజా కార్యకమాలు జరిగినవి ఉదయం 10 గంటలకు ప్రత్యేక కుంకుమ పుజాలు జరిగినవి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేయడం జరిగింది, భక్తుల రద్దీ చాలా ఎక్కువగా ఉన్నది,ఈరోజు ఆలయంలో పులిహోర ప్రసాదంగంభీరం వాస్తవ్వులు పి. సీతారాం, లక్ష్మీ దంపతులు ధన సహాయంతో పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగినది సాయంత్రం 7:00 గం అమ్మవారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకములు ఆలయ అర్చకులు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, పిల్లా వెంకటరమణ, కేశనకుర్తి అప్పారావు, పోతిన అచ్చియ్యపాత్రుడు, జగుపిల్లి అప్పారావు, పిల్లా అప్పన్న, అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, ప్రసాదు శర్మ, మూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలపై అవగాహన సదస్సు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాల ఆధ్వర్యంలో మావూరు-జన్మభూమి చివరి రోజు కార్యక్రమంలో భాగంగా ఈ గవర్నెస్ పాలన, టీజీఎస్, శాంతి భద్రతలు, ఆబ్కారీ రంగాలపై ఎండిటిఎస్ విద్యార్థులు భీమ్‌నగర్ ప్రాంతీయులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా విద్యార్డులకు ఈగవర్నెస్ పరిపాలనపై వ్యాసర చన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శోభారాణి పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. అవగాహన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా. కె.గీతాంజలి, ఎన్ శారద, ఎస్. పద్మావతి, ఎహెచ్‌డి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

లాల్ బహుదార్ శాస్త్రికి ఘన నివాళులు



లాల్‌బహుదూర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :నగర పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ జిల్లా సేవాదళ్ విభాగం అధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, దివంగత లాల్ బహాదార్ శాస్త్రి వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఆయన చిత్రపాటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ జిల్లా సేవాదళ్ విభాగం అధ్యక్షురాలు ఈగలపాటి యువశ్రీ, విశాఖ పార్లమెంట్ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు కె. రామన్న పాత్రుడు, విశాఖ పార్లమెంట్ జిల్లా సంస్కృతిక విభాగం అధ్యక్షురాలు రాధ, విశాఖ పార్లమెంట్ జిల్లా న్యాయ విభాగం అధ్యక్షురాలు శశికళ,బి. రీనా పాల్గొన్నారు.

22వ వార్డులో దుప్పట్ల పంపిణీ



పేదలకు దుప్పట్లు అందజేస్తున్న చింతపల్లి శంకర్రావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ 22వ వార్డు పెయిందొరపేట బాల్వాడి భవనంలోని వృద్ధులకు సీతారామాంజనేయ దేవాలయ అధ్యక్షులు చింతపల్లి శంకర్రావు దుప్పట్లు పంపిణీ చేసారు.ముందుగా వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.శ్రీస్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా సీతారామాంజనేయ దేవాలయం సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టినట్టు శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ వృద్ధులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి మీద వుందన్నారు. ఎంతోమంది వృద్ధులు చలిగాలులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.రవీంద్రభరత్, సంస్థ అధ్యక్షులు ఎస్ అప్పారావు, టిడిపి నాయకులు జి ప్రతాప్, చింతపల్లి పోతురాజు, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగబాలల సంక్రాంతి వేడుకలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : దివ్యాంగ బాలల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి, ఆనందం పంచడానికి చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సంక్రాంతి సంబరాలను వారిమధ్య నిర్వహిస్తోందని చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొందు సీతారాం అన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని అక్కయ్యపాలెం పావని విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో భోగిపళ్లు పోయడం తోపాటు వివిధ రకాల స్వీట్లు, వేషధారణ పోటీలు నిర్వహించి సంక్రాతి విశిష్ఠతను తెలియజెప్పేలా పాఠశాల యాజమాన్యం చేపట్టింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి సంబరాల్లో పాలు పంచుకున్నారు. బాలలు చేసే సంక్రాంతి ప్రాశస్త్యాన్ని తెలిపే విచిత్ర వేషధారణ నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగ బుబాలలు సమాజంలో ఎప్పుడు జీరోలు కాదని, హీరోలుగానే జీవిస్తారన్న విషయం సభ్యసమాజంతోపాటు తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలన్నారు. దివ్యాంగబాలల హక్కుల రక్షణకు, సంక్షేమానికి చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఎల్లప్పుడు అండగా నిలుస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షురాలు జి అనూరాధ,డి. అరుణ, ఉపాధ్యాయులు బి.బి.వి.లక్ష్మి, ఎం.కళ్యాణి, వై.లలిత, ఫిజియో థెరపిస్ట్ ఎ.భాస్కర్‌శ్రీనివాస్, చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ జనరల్ సెక్రెటరీ జివి కుమార్, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

తిరుమల ప్రతిష్టతను మరోసారి దెబ్బతీసిన జగన్



శ్రీకాకుళం,న్యూస్‌లీడర్ దేశ ప్రధాని అయినా, దేశ ప్రథమ పౌరుడైనా సరే తిరుమల వస్తే అక్కడి నిబంధనల్ని పాటించాల్సిందే అని వ్యాఖ్య.హిం దువులకు అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం ఆచారాల్ని జగన్ మంటగలిపారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. తిరుమల నిబంధనల్ని తుంగలో తొక్కి ఒక్కసారిగా వందలాది మంది కార్యకర్తలతో జగన్ తిరు మల ఆలయంలోకి వెళ్లడం అతని అహంకార ధోరణికి అద్దం పడుతోందని ఘాటుగా విమర్శించారు. స్వామి వారి దర్శనానంతరం కూడా వందలాది మంది వైకాపా కార్యకర్తలు ఆలయం వెలుపల చేసిన గొడవ చాలా దారుణమని అన్నారు. హైందవ సంప్రదాయాలకు వ్యతిరేకంగా వ్యక్తి పూజకు అద్దం పట్టేలా సీఎం.. సీఎం అంటూ వైకాపా కార్యకర్తలు చేసిన నినాదాల్ని కలిశెట్టి తీవ్రంగా తప్పుబట్టారు.మరోవైపు తిరుపతిలో జగన్, అతని అనుచరగణం చేసిన నానా హంగామా వైకాపా రౌడీ రాజకీయాలను కళ్లకు కట్టినట్లు చేసిందని తెలిపారు. తాజాగా జగన్ తిరుప తిలో ఆంతరం గికంగా అదే స్వామిని కలసి రాజకీయాలు మాట్లాడంతో ఆ రెండు పార్టీల లాలూచీ రాజకీ యాల తీరు ప్రజలకు అర్ధం అయ్యిందని చెప్పారు. నిత్యం ఏపీ హక్కుల్ని హరిస్తోన్న కేసీఆర్ తో కలసి పోరాటం చేస్తామనడం వైకాపా ద్వంద నీతికి నిదర్శనమని వివరించారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం,
దక్షిణాయనం,
హేమంత ఋతువు
పుష్య మాసం
శుక్ల పక్షం

షష్ఠి రా. 10-05 వరకు
పూర్వాభాద్ర ప. 8-42 వరకు
వర్జ్యం సా. 7-17 నుండి 9-03 వరకు
దు.ము: ఉ. 6-31 నుండి 8-06 వరకు
రా.కా : ప. 9-16 నుండి 10-47 వరకు

విశాఖపట్నం

శనివారం 12 -1-2019

నెల రోజుల పాలన

తెలంగాణ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మారింది టీఆర్ఎస్. ప్రతిపక్షం అవసరం లేదన్నట్లుగా తెలంగాణ ప్రజలు తీర్పు ఇవ్వటంతో నామ మాత్రంగా కూడా విపక్ష బలం లేని దుస్థితి. ఎన్నికల వేళ ఏదో చేస్తారనుకుని హడావుడి చేసిన కాంగ్రెస్ పార్టీ వ్యవహారం మొత్తం ప్రచార డాబు తప్పించి అసలు విషయం లేదన్నది ఓటర్లు తేల్చేశారు. ఇంకేముంది? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేసినట్లే అన్నట్లు సాగిన ప్రచారంలో బలుపు కంటే వాపు ఎక్కువగా కనిపించింది. అదే ఆ పార్టీ కొంప ముంచింది. జాగ్రత్తగా గమనిస్తే.. గెలుపు ధీమా ప్రదర్శించిన కేసీఆర్.. మోతాదు మించకుండా.. ప్రజలకు వెగటు పుట్టని చందంగా ప్రచారం చేయటాన్ని మర్చిపోకూడదు. ఎన్నికల్లో ప్రజల తీర్పు వెలువడి నేటికి నెల. డిసెంబరు 11న ఎన్నికల ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. నాడు ఎలాంటి పరిస్థితి ఉందో.. నేటికి దాదాపు అలాంటి పరిస్థితే ఉంది. ముఖ్యమంత్రిగా కేసీఆర్.. హోం మంత్రిగా మహమూద్ అలీ ఇద్దరు మాత్రమే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. చివరకు ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు.. నేటికీ ప్రమాణస్వీకారం కూడా చేయని పరిస్థితి. పీడ దినాలంటూ కేసీఆర్‌కి వారి సెంటిమెంట్‌కు తగ్గట్లే.. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రమాణస్వీకారం కూడా చేయని పరిస్థితి. ఇదొక్కటేనా? నెల రోజుల వ్యవధిలో కొత్త ప్రభుత్వానికి సంబంధించిన ఎలాంటి కీలక పరిణామం చోటు చేసుకోలేదు. మంత్రి వర్గం ఏర్పాటు కాలేదు. అసెంబ్లీ కొలువు తీరలేదు. తానేం అనుకున్నానో అది మాత్రమే చేసే అలవాటున్న కేసీఆర్ తాజా ఎన్నికల ఫలితాలు ఆయనలో మరింత మార్పు తెచ్చినట్లుగా చెప్పక తప్పదు. మొత్తంగా చూస్తే.. నెల ముగిసింది కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి ఉందని చెప్పాలి. కేసీఆర్ సర్కారుకు ఫస్ట్ బర్త్ డే గా చెబుతున్నా.. ఆ జోష్ పార్టీ నేతల్లో కనిపించకపోవటం ఆసక్తికరంగా మారింది. ఏం చేసినా సార్ మాత్రమే చేయాల్సి రావటం.. ఏం చేస్తే.. అదెలా మారుతుందోనన్న సందేహంతో ఎవరూ ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న ధోరణి చూస్తే.. ఎన్నికల ఫలితాలు విడుదలై నెల ముగిసినా.. నాడు ఏదైతే సీన్ ఉందో నేడు అదే సీన్ దాదాపుగా కొనసాగడం విశేషం. ఏదిఏమైనా ప్రజాస్వామ్యంలో ఇలాంటివి మంచివి కావేమో. ప్రజలు గంపెడాశలతో కేసీఆర్‌కు అధికారాన్ని అప్పగించారు. కానీ, కేసీఆర్ మాత్రం ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయకుండా, మంత్రివర్గాన్ని ఎంపికచేయకుండా, అసలు సభ్యులచేత ప్రమాణస్వీకారమే చేయించకుండా చేయడం నిజంగా చేటు తెచ్చేది అవుతుందేమో చూడాలి. ఎవరైనా ఒక్కటి మాత్రం గుర్తు చేసుకోవాలి. ప్రజలే అంతిమ ప్రభువులు అన్నది గుర్తిస్తే మంచింది.

భారతీయ మణిహారం వివేకానందుడు

అమెరికా దేశపు ప్రియ సహోదరులారా! అని స్వామీజీ తన మృధు మధుర కంఠస్వరంతో అనగానే సభ మూడు నిమిషాలపాటు చప్పట్లతో దద్దరిల్లింది. శబ్దం ఆగిన తరువాత తన ప్రసంగాన్ని ఆరంభించాడు. అక్కడున్న ప్రతీ ప్రతినిధి స్వామీజీ ప్రసంగాన్ని ప్రశంసించారు. వార్తాపత్రికలు ఆయన వ్యాసాన్ని ప్రముఖంగా ప్రచురించాయి. అక్కడి ప్రజలకు ఆయన ఆరాధ్యుడయ్యాడు. ఆయన మాట్లాడడానికి లేచాడంటే చాలు, చెవులు చిల్లులుపడే శబ్దంతో చప్పట్లు దద్దరిల్లేవి. కొన్ని సంస్థలు సభ జరుగుతున్నపుడు మధ్యలోనే తమ సంస్థకు ఆహ్వానించేవి. అనతి కాలంలోనే స్వామీజీకి ప్రపంచ ప్రఖ్యాతి లభించింది. ఎక్కడికి వెళ్ళినా స్వామీజీ తన ప్రసంగంలో భారతదేశపు విలువల్ని చాలా సేపు వివరించేవాడు. చరిత్ర అయినా, సామాజిక శాస్త్రం అయినా, తత్వశాస్త్రం అయినా, సాహిత్యమైనా ఎటువంటి తడబాటు లేకుండా ఉపన్యసించేవాడు. కొత్త అవతారం, హిందూ మతాన్ని చక్కగా తెలుపగల నైపుణ్యం, వికాసవంతమైన వ్యక్తిత్వం ఆయన సొంతం.

జనవరి 12 వివేకానంద జయంతి



స్వామీ వివేకానంద పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. జనవరి 12 1863లో బెంగాల్‌లో జన్మించాడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు. హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు. భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు. భారత దేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళి తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానందా. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్) లో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు.

తిరిగి భారత దేశం వచ్చి రామక ృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం" గా1984లో ప్రకటించింది. ఇక, నరేంద్రునిగా ఆయన బాల్యం చాలా చిత్రంగా గడచింది. నరేంద్ర నాథుడు బాలుడిగా ఉన్నపుడు నరేంద్రుడు చాలా ఉల్లాసంగా, చిలిపిగా ఉండేవాడు. సన్యాసుల పట్ల యోగుల పట్ల అమితమైన ప్రేమను కనబరిచేవాడు. వారు ఏదడిగినా సరే లేదనకుండా ఇచ్చేసేవాడు. పుట్టగానే పువ్వు పరిమళిస్తుందన్నట్లుగా చిన్నప్పటీ నుంచే అతనికి నిస్వార్ధ గుణం, మరియు ఔదార్య గుణాలు అలవడ్డాయి. చదువులో ముందుకెళుతున్న కొద్దీ అతని మదిలో అనుమానాలు, సందేహాలు, అస్పష్టత ఎక్కువ కాసాగినాయి. అలా మూఢ నమ్మకాలన్నింటినీ విడిచిపెట్టినప్పటికీ సత్యాన్ని మాత్రం కనుగొనలేకపోయాడు. నరేంద్రుడు తనకు వచ్చిన సందేహాలన్నీ అనేక పండితుల ముందు వెలిబుచ్చాడు. వారంతా వాదనలలో ఆరితేరిన వారు. కానీ వారి వాదనలేవీ నరేంద్రుడిని సంతృప్తిపరచలేకపోయాయి. దాంతో, ఆయన రామకృష్ణ పరమహంసను కలవడానికి దక్షిణేశ్వర్ వెళ్ళాడు. రామక ృష్ణ పరమహంస తన శిష్యులతోపాటు కూర్చుని ఉన్నారు. ఆయన చూపు నరేంద్రుని మీద పడింది. చిన్నగా నరేంద్రుడి భుజం మీద తట్టి, ఆయనతో ఇలా అన్నాడు. ఇంత ఆలస్యమైందేమి? ఇన్ని రోజులుగా నీ కోసం చూసి చూసి అలసి పోతున్నాను. నా అనుభావలన్నింటినీ ఒక సరైన వ్యక్తితో పంచుకోవాలనుకున్నాను. నీవు సామాన్యుడవు కావు. సాక్షాత్తు భువికి దిగివచ్చిన దైవ స్వరూపుడవు. నీ గురించి నేనెంతగా తపించానో తెలుసా? అంటూ కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాడు. ఆయన ప్రవర్తన నరేంద్రుడికి వింతగా తోచింది. మీరు భగవంతుని చూశారా? అని ప్రశ్నించాడు. అవును చూశాను నేను నిన్ను చూసిన విధంగానే, ఆయనతో మాట్లాడాను కూడా, అవసరమైతే నీకు కూడా చూపించగలను. కానీ భగవంతుని చూడాలని ఎవరు తపించిపోతున్నారు? అన్నాడాయన. ఇప్పటిదాకా ఎవరూ తాము భగవంతుని చూశామని చెప్పలేదు, కానీ ఈయన మాత్రం నేను భగవంతుని చూశానని చెప్తున్నాడు. ఎలా నమ్మడం?, ఇతను మతి తప్పి మాట్లాడుతుండవచ్చు. కానీ సరైన అవగాహన లేనిదే ఏ అభిప్రాయం ఏర్పరుచుకోకూడదు అని మనసులో అనుకున్నాడు నరేంద్రుడు. ఒక నెల రోజులు గడిచాయి. నరేంద్రుడు ఒక్కడే దక్షిణేశ్వర్‌కు వెళ్ళాడు. రామకృష్ణులవారు మంచం మీద విశ్రాంతి తీసుకుంటున్నారు. నరేంద్రుని చూడగానే ఆయన చాలా సంతోషించారు. మంచం మీద కూర్చోమన్నారు. అలాగే ధ్యానంలోకి వెళ్ళి ఆయన కాలును నరేంద్రుడి ఒడిలో ఉంచారు. మరుక్షణం నరేంద్రుడికి బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఆయనకేదో అయిపోతున్నట్లుగా అనిపించసాగింది. నన్నేమి చేస్తున్నావు? నా తల్లిదండ్రులు ఇంకా బతికే ఉన్నారు. నేను మళ్ళీ వారి దగ్గరకు వెళ్ళాలి. అని అరిచాడు. రామక ృష్ణుల వారు చిరునవ్వు నవ్వుతూ ఈరోజుకిది చాలు అని చెప్పి తన కాలును వెనక్కి తీసేసుకున్నారు. నరేంద్రుడు మళ్ళీ మామూలు మనిషి అయ్యాడు. రోజులు గడిచేకొద్దీ ఒకరి పట్ల మరొకరు ఆకర్షితులయ్యారు. ఒకరిని విడిచి మరొకరు ఉండలేని స్థితికి వచ్చారు. నరేంద్రుడి గొప్పతనాన్ని తెలుసుకోవడానికి రామక ృష్ణులవారికి ఎంతో సమయం పట్టలేదు. కాళికా దేవి ఆయనకు మార్గనిర్దేశం కూడా చేస్తుంది. కానీ నరేంద్రుడు మాత్రం ఆయనను పరీక్షించేవరకూ గురువుగా నిర్ణయించుకోకూడదనుకున్నాడు. నరేంద్రుడు ఆయనకు ప్రియతమ శిష్యుడు. అలాగని నరేంద్రుడు చెప్పిన అన్ని విషయాలతో ఆయన ఏకీభవించేవాడు కాదు. విగ్రహారాధన చేసేవారిని నరేంద్రుడు బాగా విమర్శించేవాడు. అద్వైతాన్ని కూడా వ్యతిరేకించాడు. అలౌకిక అనుభవాల మీద అంతగా నమ్మకం లేదు. నేనే బ్రహ్మను నేనే శివుణ్ణి అనేలాంటి వాక్యాలేవీ అతనిని అంతగా ప్రభావితం చేసేవి కావు. కానీ ఎప్పటికప్పుడు రామకృష్ణుల వారు నరేంద్రుని సరైన మార్గంలోకి తీసుకువచ్చేవాడు. తరువాత నరేంద్రుడు కొద్దిరోజులపాటు విద్యాసాగర్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించాడు. రామకృష్ణ పరమహంస మరణం తరువాత అక్కడే రామకృష్ణ మఠం స్థాపించడం జరిగింది.

ఆస్తమాతో జాగ్రత్త

ఆస్తమా ప్రస్తుతం ప్రపంచంలో పలువురిని వేధిస్తున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 2001లో మనదేశంలో సుమారు 2.5 కోట్ల మంది ఉబ్బసంతోనూ, 1.5 కోట్లమంది సిఒపిడితోనూ బాధపడుతున్నారు. 2020 నాటికీ ఈ సంఖ్య 50 శాతం పైగా పెరగవచ్చని అంచనా. పెరుగుతున్న వాతావరణ కాలుష్యం ఇందుకు కారణమని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఆధునిక జీవన శైలి, కాలుష్యం కారణంగా పలువురు ఈ వ్యాధి బారిన పడుతున్నారు. .ఆస్తమా సర్వసాధారణమైన దీర్ఘకాలిక జబ్బులలో ఒకటి. ముఖ్యంగా చలికాలంలో విపరీతంగా ఇబ్బంది పెట్టే ఆస్తమా గురించి అవగాహన కల్పించడం ద్వారా కొంతైనా అదుపులో చేయవచ్చు. ప్రాణవాయువుని శ్వాస ప్రక్రియ ద్వారా అందించడంలో ఊపిరితిత్తులు ప్రధాన భూమిక పోషిస్తాయి. ప్రతి రోజూ మన శ్వాస కోశాలు వివిధ రకమైన వాతావరణ పరిస్థితులకు, ఎలర్జెన్స్‌కి, రసాయ నాలకి, పొగ, దుమ్ము, ధూళి తదితర వాటికి లోనవుతుంటా యి. వీటి వలన వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయి. మన ముక్కులోకి, ఊపిరితిత్తులలోకి లేదా శరీరంలోకి సరిపడని సూక్ష్మపదార్థాలు (ఎలర్జెన్స్) గాలి ద్వారా లేదా ఆహారం ద్వారా ప్రవేశించినప్పుడు వాటికి ప్రతి చర్యగా మన శరీరం స్పందించి వివిధ రకాల రసాయనాలను విడుదల చేస్తుంది. వీటి ప్రభావం వలన మన శ్వాస నాళాలు కుంచించుకొని పోతాయి. ఊపిరి తీసుకోవడం కష్టమవుతుంది.

ఆస్తమా లక్షణాలు..

తరచుగా కనిపించే కొన్ని లక్షణాలతో ఆస్తమాను గుర్తించవచ్చు.- ఎక్కువగా ఆయాసం రావడం,- పిల్లి కూతలు, దగ్గు, ఛాతీ బరువుగా ఉండడం, - కొద్ది దూరం నడిచినా.. మెట్లు ఎక్కినా ఆయాసం - ఆస్తమా



వచ్చిన వారిలో తుమ్ములు ఎక్కువగా రావడం,

- ముక్కు నుంచి నీరు కారడం,కారణాలు ఆస్తమాకు ముఖ్య కారణం వాతావరణ కాలుష్యం. అయితే ఇంటి బయట కాలుష్యమే కాదు ఇంటి లోపలి గాలి కాలుష్యం వలన కూడా ఆస్తమా రావచ్చు. ముఖ్యంగా - ఇల్లు ఊడ్చడం, దుమ్ము దులపడం, - గ్యాస్ స్టవ్ వాడడం వలన, - అగరబత్తీలు వాడడం, ధూమపానం, డీప్ ఫ్రై చేసినప్పుడు వచ్చే వాసన, పొగ గాలిలోకి పార్టి క్యులేట్ మెటీరియల్స్, రసాయనాలు, నైట్రోజన్ డై ఆక్సైడ్ వంటి వాటిని విడుదల చేస్తాయి. ఇవి ఆస్తమాకు కారణం కావచ్చు.. ఆస్తమా తీవ్రత పెరగవచ్చు.

- ఇంట్లో వాడే ఎయిర్ ఫ్రెష్‌నర్స్, అయోనైజర్స్, జిరాక్స్ యంత్రాలు, ఎయిర్ క్లీనర్స్, ఫిల్టర్స్, ప్యూరిఫయర్స్ తదితర వాటి వలన ఇంట్లో ఓజోన్ ఉత్పత్తి అవుతుంది. వీటి కారణంగా కూడా ఆస్తమా వస్తుంది.

గాలి కాలుష్యం వాహనాల వలన జరుగుతుంది. ముఖ్యంగా డీజిల్ వాహనాల వలన గాలిలోని పార్టిక్యు లేట్ మేటర్, నైట్రోజన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, సీసం పొగ లు, కార్బన్ మోనాక్సైడ్ వంటివి సూర్యరశ్మితో చర్య జరిగి ఓ జోన్, పొగమంచును విడుదల చేస్తాయి. వీటి వలన బ్రాంకై టిస్, ఆస్తమా లాంటి సమస్యలు పెరుగుతున్నాయి.

దిన ఫలాలు

శనివారం 12-1-2019

మేషం: సెంటిమెంట్ వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏకపక్ష నిర్ణయాలు లాభించవు. ప్రయాణాలు అనుకూలిస్తాయి. అలౌకిక విషయాల పట్ల ఆసక్తి చూపుతారు.

వృషభం: ఉన్నతాధికారులతో లౌక్యంగా వ్యవహరిస్తారు. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఖర్చులు అదుపులో ఉంటాయి. విద్యావిధానంలో మార్పులు చేస్తారు.

మిథునం: ప్రత్యర్థులకు శక్తిసామర్థ్యాలతో జవాబు చెబుతారు. బంధువర్గానికి సంబంధించిన కొన్ని వ్యవహారాలను స్వయంగా పర్యవేక్షిస్తారు. ఆకస్మిక ప్రయాణ సూచన.

కర్కాటకం: నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి అనుకూలమైన కాలం. ప్రతిభాపాటవాలు వెలుగుచూస్తాయి. ఆకర్షణీయమైన వ్యక్తిత్వం కలిగిన వారితో పరిచయాలు ఏర్పడతాయి.

సింహం: బహుమతులను అందుకుంటారు. చెప్పుకోదగిన ఇబ్బందులు ఉండవు. భాగస్వామ్య వ్యాపారాలలో అప్రమత్తంగా ఉండాలి. కీలక విషయాలలో ఓర్పును కనబరచండి.

కన్య: ఇతరులకు మీ వంతు సహాసహకారాలను అందిస్తారు. పనుల పట్ల శ్రద్ధ కొంతవరకు తగ్గినట్లు అనిపిస్తుంది. అదృష్టం అండగా నిలుస్తుంది. విద్యార్థులకు అనుకూలం.

తుల: అధికంగా శ్రమిస్తారు. ఫలితాలను కూడా అదేవిధంగా సాదిస్తారు. ఆర్థిక సర్దుబాట్లను నేర్పుగా చేయగలుగుతారు. సందర్భోచితంగా వ్యవహరిస్తారు. పెండింగ్ బిల్స్ ఓ దరికి వస్తాయి

వృశ్చికం: గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకునే ప్రయత్నాలు చేస్తారు. ఆత్మీయవర్గం సూచనలను పరిగణలోనికి తీసుకుంటారు. సానుకూల ఫలితాలు ఉంటాయి.

ధనుస్సు: కోర్టు వ్యవహారాలలో మార్పులు చోటు చేసుకుంటాయి. సానుకూల సమాచారాన్ని సకాలంలో అందుకుంటారు. శ్రమకు తగిన గుర్తింపును పోరాడి తెచ్చుకుంటారు.

మకరం: మెరుగైన పనితీరును కనబరుస్తారు. ఇంటిలోని పోరు విసుగు పుట్టిస్తుంది. తక్కువ శ్రమతో అధికంగా లాభ పడుతున్న వారిని గమనిస్తారు. కారణాలు అన్వేషిస్తారు.

కుంభం: ధనమే అన్నింటికీ మూలమని నమ్ముతారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సంతాన యోగక్షేమాలకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. ముఖ్యమైన కార్యక్రమం వాయిదా పడుతుంది.

మీనం: రహస్య సమాచారం వెలుగుచూస్తుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు. స్థిరాస్తి పత్రాలు చేతికందుతాయి. పక్షపాత ధోరణి అవలంభించే వారికి దూరం.

శరణాగతి

మన బలహీనత పరమేశ్వరుడికి చెప్పగలిగితే శరణాగతి. ఎందరో పెద్దలు వెళ్ళి భగవంతుడి దగ్గర చెప్పుకున్నారు. ఈశ్వరా! నాకు చిత్తశుద్ధిని ఇవ్వు. దుర్మార్గపు బుద్ధి వద్దు. పైకి ఒకలా కనబడుతూ చెరువులో నిలబడిన కొంగ ఒంటికాలి మీద నిలబడి తెల్లగా ఉండి జపం చేస్తున్నట్లుగా ఉండి చేపపిల్ల కనబడితే చటుక్కున ఎత్తుకు పోయినట్లు నేనే ఏ పంచ కడితేనేం? ఏ లాల్చీ కడితేనేం? ఎంత విభూతి పెడి తేనేం? ఎంత బొట్టు పెడితేనేం? ఈశ్వరా! లోపల మనస్సు శుద్ధం కావట్లేదు. నన్ను ఈడ్చేస్తోంది. పరమే శ్వరా! జోక్యం చేసుకొని కాపాడాలి నన్ను నువ్వు అని అడిగితే నీ సాధనలో నువ్వు పూన్చు కోలేకపోతే ధర్మా న్ని నువ్వు పట్టుకోలేకపోతే అప్పుడు ఈశ్వరుడు జోక్యం చేసుకుంటాడు. నిజంగా నిన్ను బాధ పెడుతు న్నది ఏదో ఎందుకు ధర్మాన్ని పట్టుకోలేకపోతున్నావో ఏది నిన్ను



ఈడ్చేస్తుందో అది భగవంతుడితో చెప్పు. నీకు మనస్సు ఇచ్చిన వాడు, బుద్ధిని ఇచ్చినవాడు, ఇంద్రి యములను ఇచ్చిన వాడు, శాస్త్రమును ఇచ్చిన వాడు, గురువును ఇచ్చినవాడు, వేదములు ఇచ్చిన వాడు, ధర్మమును చెప్పిన వాడు, ఆయన చెప్పింది పట్టుకోలేక పోతే ఆయనకి చెప్పు. ఆయన జోక్యం చేసుకుంటాడు. నీ మనస్సును శుద్ధి చేస్తాడు. నీ మనస్సు మారుస్తాడు. నువ్వు ధర్మం పట్టుకొనేటట్లు చేస్తాడు.

చరిత్రలో - జనవరి-12

1863 : ప్రముఖ భారతీయ తత్త్వవేత్త స్వామి వివేకానంద జననం (మ. 1902). ఈ రోజును జాతీయ యువజన దినోత్సవంగా పాటిస్తారు.

1869 : భారతీయ తత్వవేత్త భగవాన్ దాస్ జననం (మ. 1958).

1896 : అమెరికాకు చెందిన డా. హెన్రీ ఎల్. స్మిత్ మొట్టమొదటి ఎక్స్-రే తీశాడు.

1908 : రేడియో సందేశాలను చాలా దూర ప్రాంతాలకు ఈఫిల్ టవర్ నుండి మొట్టమొదటిసారి ప్రసారం చేసారు.

1940: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎం. వీరప్ప మొయిలీ జననం.

1998 : పంతొమ్మిది యూరోపియన్ దేశాలు మానవ క్లోనింగ్‌పై ఆంక్షలు విధించేందుకు ముందుకొచ్చాయి.

2004 : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే మరణం (జ. 1926).

1895 : ప్రముఖ వైద్య శాస్త్రవేత్త, యల్లాప్రగడ సుబ్బా రావు జననం (మ. 1948). యల్లాప్రగడ సుబ్బారావు (జనవరి 12, 1895 - ఆగష్టు 9, 1948) భారత దేశానికి చెందిన వైద్య శాస్త్రజ్ఞులలో చాలా ప్రసిద్ధి చెందిన వ్యక్తి. లెడర్లీ ప్రయోగశాలలో వైద్యబృందం నాయకులుగా ఫోలిక్ ఆమ్లం యొక్క



నిజస్వరూపాన్ని కనుగొన్నాడు. అందులోని బంగారు వన్నె భస్మం (స్ప్రూ వ్యాధి, మక్రోసైటిక్ అనీమియా అను రక్తహీనత వల్ల కలిగే వ్యాధి నిర్మూలనకు అస మానమైన, అద్భుతమైన మం దుగా నిర్ణయింపబడింది. క్షయరోగ నివారణియగు బసోనికోటి నికాసిడ్, హైడ్రాక్సైడ్ మందులను కనుగొన్నారు. బోదకాలు, టైఫాయిడ్, పాండురోగం మున్నగు వ్యాధులకు పూర్తిగా నిర్మూలింపగల మందులను కనుగొన్నాడు. ఇయన పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం బస్తీలో 1895, జనవరి 12 న జన్మించారు. తండ్రి పేరు జగన్నాథం. ఎలిమెంటరీ, ఉన్నత పాఠశాల చదువులు పూర్తి చేసేట ప్పటికి తండ్రి చిరు ఉద్యోగిగానే రిటైర్ అయ్యాడు. ఇక, ఈయనను చదివించడానికి తండ్రి వెనుకంజ వేయగా తల్లి పట్టుబట్టి ఈయనను రాజమండ్రికి పంపించి మెట్రిక్యులేషన్ పరీక్ష చదివించారు. ఫెయిలయ్యారు. ఇంతలో తండ్రి మరణించాడు. తల్లి పట్టుదలతో మద్రా సుకు పంపదల్చగా చేత చిల్లిగవ్వ లేదు. పుస్తెలు అమ్మి కొడుకు చదువుకు ఇచ్చింది.

మహాభారతం

ఎప్పుడయితే బ్రహ్మాస్త్రానికి ఆగ్నేయాస్త్రం నిస్తేజమయిందో అప్పుడు అర్జునుని శస్త్రాస్త్ర సంపద ముందు తానెం దుకూ పనికిరానని తెలుసుకుని లోలోపల చాలా బాధప డ్డాడు అశ్వత్థామ. ఆ తర్వాత ఆ బాధతో సిగ్గుమాలి ఇంకా యుద్ధం చేయడం అనవసరం అనుకున్నాడు. విల్లమ్ములు విసిరేసి రథం దిగి, వెను తిరిగి చూడకుండా ముందుకు నడిచాడు. తల దించుకుని ముందుకు నడుస్తోన్న అతని సమ క్షంలో అపార తపోరాశి వేదవ్యాస మౌని సాక్షాత్క రించాడు. మౌని అలా కనిపించగానే చేతులు జోడించాడు అశ్వత్థామ. తర్వాత బొంగురుపోయిన కంఠంతో ఇలా ప్రశ్నించాడు."సురుసుర గంధర్వాది శూరాగ్రేసురులు కూడా ఆగ్నేయాస్త్ర జ్వాలలకు ఆహుతి కావాలి కదా! మరి...కృష్ణా ర్జునులు ఎందుకు ఆహుతి కాలేదు? పైగా బ్రహ్మాస్త్ర ప్రయో గంతో ఆగ్నేయాస్త్రం నిస్తేజమై నేల కూలిపోయిం దంటే...అర్థం కాకుండా ఉంది. ఇలా ఎందుకు జరి గింది""ఎందుకు జరిగిందంటే...గతంలో దేవాధిదేవుడు విష్ణుమూర్తి మైనాక పర్వతం మీద చేతులు పైకెత్తి కేవలం గాలినే భోంచేస్తూ పరమేశ్వరుని గురించి ఘోర తపస్సు చేశాడు. అతని తపోనిష్ఠకు ఎంతగానో మెచ్చుకుని మహాదేవుడు సాక్షాత్కరించాడు. పరమే శ్వర సాక్షాత్కారానికి పొంగిపోయి ఇలా ప్రస్తుతించాడు విష్ణుమూర్తి."మహేశ్వరా! స్థావర జంగమాత్మక మయిన ఈ జగత్తు అంతా నీ వల్లనే సముద్భవిస్తున్నది. అమరులు ఆదిగా జీవులందరూ నీ కరుణా కటాక్ష వీక్షణ వల్లనే సుఖిస్తున్నారు. నిన్ను మననం చేస్తే చాలు! మోక్ష పదవి లభిస్తున్నది.

నీ సాక్షాత్కారం నా అదృష్టంగా భావిస్తున్నాను. నిన్నే భక్తితో కొలుస్తున్న నాకు అనన్య సామాన్య ప్రభావం ప్రసాదించ గలవు""తప్పకుండా! మానవులు, అమరులు, గంధ ర్వులు, కిన్నరులు, గరుడులు, ఉరగులు మొదలయిన వారిని ఇక నీవు అనాయసంగా నిర్జించగలవు. శస్త్రా_స్త్రాలు, జలం, అగ్ని, వజ్రాయుధం, ఆర్ద్ర వస్తువులు, శుష్కవస్తువులు, స్థావరాలు, జంగమాలు మొదలయినవేవీ ఇక మీదట నీకు మృత్యుభీతిగాని, అపాయ భయంగాని కలిగించలేవు. యుద్ధంలో నన్ను కూడా



పరమేశ్వర మహిమలు

అలవోకగా నిర్జించగలవు" అని మహనీయ వరాన్ని ప్రసాదించాడు.

అప్పటి నుండి నారాయణ దేవుడు ఎంతటి వారికయినా అజయ్యుడై వెలుగొందుతున్నాడు. అతని మహిమ వల్ల సముద్భవించిన నరుడు సామాన్యుడా? అన్ని విధాలా ఆ నారాయణదేవునితో తులతూగ గలిగిన వాడు. పైగా అతనికి సఖుడై సంచరిస్తున్నాడు. మహితాత్ములు ఆ నర నారాయణులిద్దరూ అవసరమయినప్పుడు ధర్మ సంస్థాపనార్థం, దానవ సంహారార్థం ధరణీతలిపై అవతరించి యథే చ్ఛగా వ్యవహరిస్తున్నారు.

ఆ నరనారాయణులే ఈ శ్రీకృష్ణార్జునులు.అశ్వత్థామా! నువ్వు అపార తపస్సంపన్నుడివే! విద్యా రహస్యాలన్నీ తెలిసిన వాడివే! అయినా నువ్వే మాత్రం ఆ నర నారాయణులతో సరిపోవు. దీనికో కారణం ఉంది. అదేమిటంటే...

పూర్వజన్మలో నువ్వు మట్టితో శివుని బొమ్మను చేసి ఆరాధించావు. అయితే ఆ కృషార్జునులు పూర్వజన్మలో లింగాకారంలో శివుణ్ణి ప్రతిష్ఠించి అర్చించి ధన్యులయ్యారు. ఏ తీరులో ఆ స్వామిని పూజించినా అభీష్టాలు నెరవేరుతున్న మాట నిజమే! కాని శివదేవుని ప్రతిమ ఆరాధన కన్నా లింగార్చన అత్యధిక ఫలప్రదమని విజ్ఞులు చెబుతున్నారు. అందువల్లనే వారిద్దరూ నీకంటే అధికులైనారు. ఈ కారణంగానే నువ్వు ఎన్ని విధాల ప్రయత్నించినా ఆ మహనీయుల్ని ఓడిం చలేకపోతున్నావు. ఆనాటి ఫలితాల తారతమ్యం నువ్వు అనుభవించక తప్పదు" అన్నాడు వేదవ్యాసుడు. దాంతో లోలోపలి పరాజయ అవమానాన్ని నిగ్రహించుకుని శివున్ని ధ్యానించాడు అశ్వత్థామ. విష్ణుదేవుని ప్రభావాన్ని ప్రస్తుతించాడు. తర్వాత మళ్ళీ వ్యాసునికి నమస్కరించాడు. అశ్వత్థామను దీవించి అదృశ్యమయ్యాడు వ్యాసుడు. మౌని అలా అదృశ్యమవడంతో తిరిగి వచ్చి తన రథం మీద కూర్చున్నాడు అశ్వత్థామ. అంతలో సూర్యాస్తమయం అయింది. దుర్యో ధనుడు సమీపించాడతన్ని. సంగ్రామ విరమణం సము చితమన్నాడు. 'సరే' అన్నాడు అశ్వత్థామ. ఇరు పక్షాల వారు సమరాన్ని విరమించి శిబిరాల్లోకి ప్రవేశించి విశ్రమించారు.

పేదలకు అండగా ఉన్న ప్రభుత్వం టీడీపీయే: ఎంపీ ముత్తంశెట్టి

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: అనకాపల్లి మండలంలోని మెట్టపాలెం పంచాయతీలో జన్మభూమి– మా ఊరు ఆరవ విడత ముగింపు కార్యక్రమానికి శుక్రవారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా అభివృద్ధి చేసుకొస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోయినప్పటికీ పేదలకు అండగా ఉన్న ప్రభుత్వం తెలుగుదేశంపార్టీ అని అన్నారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ దరఖాస్తు పెట్టుకున్న వెంటనే ప్రతీ సమస్యను పరిష్కరిస్తున్న ఘనత చంద్రబాబునాయుడు ప్రభుత్వమని అన్నారు. చెరకు సరఫరా చేసిన రెండవ రోజే రైతులకు వారి అకౌంట్లలో సొమ్మును జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి, ఆర్డీవో సూర్యకళ, ముత్తంశెట్టి మహేష్, డాకర్ సత్యవతి, మాజీ సర్పంచులు కర్రి దేముడు, చీకటి రాంబాబు, పూడి చిన్నారావు, కాశీనాయుడు, పోల్నాటి అప్పారావు, ముప్వల అప్పలనాయుడు, ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ ముత్తంశెట్టి

కశింకోటలో... మండలంలోని కొత్తపల్లి బుచ్చెయ్యపేట గ్రామంలో శుక్రవారం జరిగిన జన్మభూమి – మా ఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హాజరై గ్రామంలో ప్రతీ వార్డులో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, ఆర్ఈసీఎస్ ఛైర్మన్ మలసాల రమణరావు, ఉగ్గిన రమణమూర్తి, బుదిరెడ్డి గంగయ్య, ఈవోఆర్డీ వీరభద్రరావు, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నక్కపల్లిలో... పేదలందరికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వ పథకాలు అందుబాటులోకి తెచ్చారని, వాటిని ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహాశీల్దార్ జయప్రకాష్, ఈవోపీఆర్డీ పీఎస్ కుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏంపీవో నానిబాబు, ఎంఈవో డీవీడీ ప్రసాద్, వెలుగు ఏపీఎం శివ ప్రసాద్, మండల టీడీపీ నాయకులు కురందాసు నూకరాజు, 30పడకల ఆసుపత్రి ఛైర్మన్ కె.వెంకటేశ్, టీడీపీ నాయకులు కేవీవీ సత్యనారాయణ, పిచ్చి కొర్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో... గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి – మా ఊరు కార్యక్రమం ఏర్పాటు చేసిందని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో పాటు మాజీ ఉప సర్పంచ్ మద్దాల ప్రసాద్, వేగి గాంధీ, పంచాయతీ కార్యదర్శి కేఆర్‌కే లింగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరవాడలో... పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరవ వీడవ జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంక్రాంతి సంబరాలను పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలను వీకించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు నీలబాబు, వైస్ ఎంపీపీ చింతకాయల సుజాత ముత్యాలు, తహాశీల్దార్ కేవీవీ శివ, ఎంపీడీవో కె.కరుణకుమారి, ఈవోపీఆర్డీ హేమసుందర్ పాల్గొన్నారు.

తాడుపెద్దు సేవా సంఘం గురువు సింహాచలం మృతి


సూరిశెట్టి సింహాచలం (ఫైల్‌ఫోటో)

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని గవరపాలెం చినరామస్వామి దేవస్థానం ఛైర్మన్ విల్లూరి జోగినాయుడు ఆధ్వర్యంలో నడుస్తున్న సూరిశెట్టి వారి సేవగరిడి సంఘం ద్వారా వివిధ గ్రామాల నుంచి తాడుపెద్దు సేవ, దశవతారాలు నేర్పిన సూరిశెట్టివారి సేవగరిడి సంఘం గురువు సూరిశెట్టి సింహాచలం (98) గురువారం సాయంత్రం మృతిచెందారు. వివిధ గ్రామాల తాడుపెద్దు సేవా సంఘాలు సింహాచలం అంత్యక్రియలలో పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు కర్రి వరహాల నూకరాజు మాట్లాడుతూ సంక్రాంతి సమయంలో భజన గ్రూపులు గ్రామాలకు వెళ్లి బహుమతులు తెచ్చేవారన్నారు. సింహాచలం నేర్పిన తాడుపెద్దు సంఘా చాలా గ్రామాలలో బహుమతులు పొందాయన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

డేవెన్సీ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందర్యయ్య


సిమ్మింగ్ పోటీలు జరుగుతున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని డేవెన్సీ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందర్యయ్య చెప్పారు. మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలోగల స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా గురు, శుక్రవారాల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్ధులకు మెమోంటోలు, ప్రసంశా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సుందరయ్య మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒత్తిడిని దూరం చేసి మంచి విద్యను, ఆరోగ్యాన్ని అందించడమే ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రమణాజీ, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి తరువాత స్టేషన్‌రోడ్డు విస్తరణ పనులు

ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రోడ్డు విస్తరణకు భవన యజమానులు సహకరించి పట్టణ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం చిన్నవీధి కళ్యాణ మండపంలో స్టేషన్‌రోడ్డు రోడ్డు విస్తరణలో భవనాలు, స్థలాలు కోల్పోయిన 44మందికి 47లక్షల72వేల 293రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పీలా చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ తరువాత ఈ రోడ్డు విస్తరణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణ జరిగిన వెంటనే రోడ్డుపై వ్యర్థాలను ఎప్పటికప్పుడు ప్రజలకు ఇబ్బంది కలగకుండా తొలగించాలని కోరారు. 22ఎలో పడినటువంటి స్థలాలన్నింటికి కూడా జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి ఐదు రోజులలోనే నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. రోడ్డు విస్తరణకు సహకరించిన భవన యజమానులందరికి ఎమ్మెల్యే పీలా ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. భవిష్యత్తులో ఎవరికి ఎటువంటి అవసరమైన తాను పూర్తి సహాయ, సహకారాలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ అమర్‌నాథ్, టీపీఎస్ తిరుపతిరావు, జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ కడిమిశెట్టి రాంజీ, టీడీపీ నాయకులు కొణతాల వెంకటరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు, పలకా సత్యనారాయణ, అగ్రెపు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

12నుంచి షెటిల్ బాడ్మింటన్ పోటీలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: సంక్రాంతి సందర్భంగా పట్టణంలోని జార్జిక్లబ్ ఆవరణలో అబ్దుల్ కలాం సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు షెటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించబడునని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆళ్ల ప్రవీణ్‌కుమార్, కోచ్ కొణతాల మోహన్ సురేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 7997 882789, 9492590697 నంబర్లలో సంప్రదించాలని వీరు కోరారు.

జగన్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వైసీపీ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు (జానీ)

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: వైఎస్సార్ సీపీ నాయకులు జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో పాటు కొత్తగా రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు (జానీ) అన్నారు. శుక్రవారం ఉదయం రింగురోడ్డులో గల వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటయిన పట్టణ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయవలసిన ఎంతైనా ఉందన్నారు. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ సాధనకు అలుపెరగని పోరాటం చేసి పాదయాత్ర చేపట్టిన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ జన్మదిన వేడుకలను ఈ నెల 22న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. అమర్‌నాథ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రింగురోడ్డు వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొనాలని ఆయన కోరారు. పేదలకు బియ్యం పంపిణీ, వస్త్రాలు పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలను అమర్‌నాథ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తరలి రావాలని జానకీరామరాజు (జానీ) పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు కొణతాల మురళీకృష్ణ, జాజుల రమేష్, బొడ్డేడ శివ, ఏవీ రత్నకుమారి, సూరిశెట్టి రమణ అప్పారావు, కుండల రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ పొలమరశెట్టి మురళీ, లట్టాల మురళీ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు (జానీ)

సరిహద్దు సమస్య పరిష్కరించాలి



అనకాపల్లి, న్యూస్‌లీడర్ : రేబాక, గొలగాం గ్రామాల మధ్య సరిహద్దు ప్రధాన సమస్యగా మారింది. సర్వేనెంబర్ 73లో ఇరు గ్రామాల మధ్య రెవెన్యూ బోర్డర్ లేకపోవడంతో గతంలో లేఅవుట్ వేసినటువంటి ఇరు గ్రామాల సరిహద్దుల్లో ఆక్రమణదారులు ఇరు గ్రామాల మధ్య కొన్ని ఇళ్ళు మాగ్రామంలో అంటే మా గ్రామంలో అంటూవాదోప వాదాలకు దిగుతున్నారు. ఈ నేపధ్యంలో కొన్ని అసాంఘిక శక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ వివాదాన్ని అవకాశంగా తీసుకుని పబ్బం గడుపుకొంటున్నారు. రాష్ట్ర యావత్తు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జన్మభూమి కార్యక్రమాలు ముగించేలోపు ఈసమస్యకు పరిష్కారం తెలియజేయాలని కోరుకుంటున్నారు. అసాంఘిక శక్తులకు ప్రోత్సాహం ఇవ్వకుండా ఇరు గ్రామాల మధ్య సర్వేయర్, వీఆర్వోలు, ఆర్ఐలు రెవెన్యూ బోర్డర్ ఏర్పాటు చేసి గ్రామాలమధ్య సయోధ్యను కల్పించాలని తహశీల్దార్‌కు విన్నవించుకున్నారు. గత కొంత కాలంగా రెవెన్యూ బోర్డర్‌లో అక్రమాలు జరుగుతున్నాయి. దీనిని ఆసరాగా చేసుకుని రియల్‌ఎస్టేట్, అసాంఘిక శక్తులు కులాలను, వర్గాలను రెచ్చగొట్టి రెండుగ్రామాల మధ్య అల్లర్లు సృష్టిస్తున్నారని వాపోతున్నారు. పూర్వీకుల హాయాం నుంచి రెండుగ్రామాల రైతులు నీలగిరితోటలు, జీడి మామిడి తోటలు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వీరికి అవగాహన లేకపోవడంతో రెవెన్యూ పరిధిలో ఉందనిచెప్పి వృక్షసంపదను అక్రమంగా చేజిక్కించుకుంటున్నారు. కొన్నేళ్లుగా పెంచిన వృక్షాలను రాబందుల్లా తన్నుకుపోవడంతో రైతులు నష్టపోవడమే కాకుండా అప్పులపాలు అవుతున్నామని ఆవేదన చెందుతున్నారు.

యాదవ్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వాయిబోయిన


వాయిబోయిన శేఖర్‌యాదవ్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: విశాఖజిల్లా యాదవ్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనకాపల్లి పట్టణానికి చెందిన వాయిబోయిన శేఖర్ యాదవ్‌ను నియమించినట్లు యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 12వ తేదీన విశాఖపట్నం శివాజీపార్కు ఎదురుగా ఏవేరా ఫంక్షన్ హాలులో జిల్లా యాదవ్ యువత సమావేశం జరుగుతుందన్నారు.

ఆడపిల్లలు విద్యతో పాటు

అన్ని రంగాల్లో రాణించాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఆడపిల్లలు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించేందుకు తగిన కృషి చేయాలని దాడి విద్యా సంస్థల చైర్మన్ దాడి రత్నాకర్ అన్నారు. మండలంలోని పిసినికాడ గ్రామంలో దాడి వీరునాయుడు డిగ్రీ కాలేజీ విద్యార్థులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రత్నాకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఆడపిల్లల చదువు దేశాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. అలాగే అవసరమైన వారికి దాడి విద్యా సంస్థల తరపున సాయం అందిస్తామని రత్నాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాడి కమలాదేవి, దాడి రాము, కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, కార్యదర్శి ఎ.లక్ష్మీదేవి, హెచ్ఎం డీజే క్రాంతికుమార్, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న రత్నాకర్

తాజంగి రోడ్డులో దారి దోపిడి


బాధితుడు

నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్: తాజంగి రోడ్డులో ఏపి31వైఎక్స్ 1617 నెంబరు గల కారులో ఐదురుగురు దారి కాసి దోపిడి చేశారు. బుచ్చింపేటకు చెందిన ఎన్.చిరంజీవి టిప్పర్‌ను ఆపి కొట్టి నగదు, సెల్‌ఫోన్ తీసుకొనిపోయారని బాధితుడు వాపోయాడు. ఎస్.కోటకు చెందిన టూరిస్టులను వారి కారుపై దౌర్జన్యం చేసి నగదు సెల్‌ఫోన్ లాక్కొని గాయపరిచి పరారైనట్లు చిరంజీవి తెలిపారు.

ఏపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్‌గా లోవరాజు

కోటవురట్ల, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కౌన్సిలర్‌గా పి.కొత్తపల్లి ఎంపియుపి స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయుడు రొంగలలోవరాజు ఎంపికైనట్లు జిల్లా కార్యదర్శి సత్యాడదాసు తెలిపారు. కోటవురట్ల ఏపిటిఎఫ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఉపాధ్యాయులంతా ఏకగ్రీవంగా లోవరాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ ఉపాధ్యాయల సమస్యల సాధనకు ఏపిటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.

అన్న క్యాంటీన్ ప్రారంభం

నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం నర్సీపట్నంలో అన్నక్యాంటీన్‌ను కలెక్టర్, మంత్రి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖజిల్లాకు 27 మంజూరు చేయగా నర్సీపట్నంలో 25వ క్యాంటీన్ ప్రారంభించినట్లు తెలిపారు. అన్న క్యాంటీన్‌ను అక్షయపాత్ర సహకారంతో 98శాతం ప్రజల ఆమోదంతో రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ 2 నుంచి 11వరకు జరిగిన జన్మభూమి కార్యక్రమాలు మంచి సంతృప్తినిచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 150 సెక్షన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబునాయుడు ప్రభుత్వం యాక్షన్‌ప్లాన్ చేసిందన్నారు. ప్రతీ ఇంటికి అవసరాలు తీర్చే విధంగా పక్కా ప్రణాళికతో యాక్షన్ ప్లాన్ ఉంటుందని చెప్పారు. అన్న క్యాంటీన్లను నియోజకవర్గంకు ఒకటి చొప్పున మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వీటిని మాకవరపాలెంలో ఒకటి, నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్‌లో ఒకటి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జేసి–2 సిరి, మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల అనిత, వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు, డిఎఫ్ఒ శేఖర్‌బాబు, ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, ఏఎస్పీ ఆరీఫ్‌హఫిజ్, మున్సిపల్ జిల్లా అధికారి వర్మ, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

జిల్లాలో 527 సంపద కేంద్రాల నిర్మాణాలు పూర్తి

జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి వెల్లడి

నాతవరం, న్యూస్‌లీడర్: జిల్లాలో 527 చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్మాణం పూర్తయ్యాయని జిల్లా పంచాయతీ అధికారి(డిపిఒ) వి.కృష్ణకుమారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 925 గ్రామ పంచాయతీల్లో మొదటి విడతగా 644 కేంద్రాలను నెలాఖరుకు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు 527 కేంద్రాలు పూర్తి అయ్యాయన్నారు. వీటిలో 400 కేంద్రాలను వినియోగంలోకి తీసుకువచ్చామన్నారు. కేంద్రాలు నిర్మించిన పంచాయతీలకు వెయ్యి మంది జనాభాకు ఒక్కటి చొప్పున ట్రైసైకిల్ ఇస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 2400 ట్రైసైకిళ్లు అవసరం కాగా ఇప్పటి వరకు 780 అందజేశామన్నారు. తడి చెత్త పొడి చెత్త సేకరణకు జిల్లాలో 8లక్షలకు పైగా డస్ట్‌బిన్లు అవసరం కాగా 2లక్షలకు పైగా ఇచ్చినట్లు చెప్పారు. జిల్లాలో తొమ్మిది చోట్ల శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ గ్లాసులు, సీసాలు కటింగ్ చేసేందుకు 15 కేంద్రాలు యంత్రాలు ఏర్పాటు చేశామన్నారు.

రైతులకు సంక్రాంతి బోనస్ పంపిణీ


సంక్రాంతి నగదును పంపిణీ చేస్తున్న పుప్పాల, పెరుమాళ్ల

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగులలో పాల సంఘం భవనం వద్ద శుక్రవారం ఉదయం విశాఖ డెయిరీకి పాలుపోసే రైతులు 367మందికి ఐదు లక్షల 95వేల 197 రూపాయలను మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ల వెంకటరావు చేతులమీదుగా రైతులకు సంక్రాంతి నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు బొడ్డేడ గంగాధరరావు, పాల సంఘం కార్యదర్శి గండి జోగినాయుడు, డెయిరీ సూపర్‌వైజర్ ఇ.రామకృష్ణ పాల్గొన్నారు.

మైక్‌సెట్ మూగబోయింది


నల్లబిడ్డి రమణాజీ

మాడుగుల, న్యూస్‌లీడర్: పండగైన జాతరైనా ప్రభుత్వానికి సంబంధించి ఏ సమావేశమైనా రాజకీయనాయకులు సమావేశాలైనా తప్పనిసరిగా నల్లబిడ్డి రమణాజీ మైకు ప్రచారానికి ఉండవలసిందే. గత కొన్ని సంవత్సరాలుగా మాడుగులలోనే కాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాలలో మైక్‌సెట్ రమణాజీగా గుర్తింపు పొందిన నల్లబిడ్డి రమణాజీ (55) ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోవడంతో మాడుగుల గ్రామంలో విషాదఛాయలు అలుపుకున్నాయి. చనిపోయే గంట ముందు వరకు జన్మభూమి, సంక్రాంతి సంబరాలు గురించి మైక్ ద్వారా ప్రచారం చేసి హఠాత్తుగా గుండెపోటుతో చనిపోవడం బాధాకరమని మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మోదకొండమ్మ అమ్మవారి ఆలయ ఛైర్మన్ పుప్పాలరాజు, మాజీ సర్పంచులు వేమవరపు వెంకటరమణ, దంగేటి సూర్యారావు, మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ల వెంకటరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పెద్దబాబు, రాఖీ శ్రీను, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, బసవపరమేష్, సయ్యపురెడ్డి సత్తిబాబు, భీముని జగన్నాథరావు, భీమరశెట్టి పైడియ్యనాయుడు ఆవేదన వ్యక్తం చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలనాటి మధుర గేయాలను మైక్‌సెట్ ద్వారా ఆలపిస్తూ మైక్ ప్రచారం చేయడం అతని ప్రత్యేకత అని, అతని గంభీరమైన గొంతు అందరికి పరిచయం అని, అలా ప్రచారం చేసి మరొకరు ఉండరని గ్రామ పెద్దలు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారత నిర్మాణసేన సభ్యులు, అలమండ సూర్యారావు, కొర్ని దేముడు, కొట్యాడ భాస్కరరావు, రొబ్బా మహేష్, జవ్వాది, వరహాలు, దాసరి ప్రసాద్, చల్లా రామస్వామి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జనసేన గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

జనసైనికుల ఆత్మీయ సమావేశంలో గెడ్డం బుజ్జి

ఎస్ రాయవరం, న్యూస్‌లీడర్: రానున్న శాసనసభ ఎన్నికలలో పాయకరావుపేట నియోకవర్గంలో జనసేన గెలుపే ధ్యేయంగా పనిచేయాలని జనసేన ముఖ్య నాయకుడు గెడ్డం బుజ్జి పిలుపునిచ్చారు. గురువారం గోకులపాడు వద్ద గల డెయిరీ కళ్యాణమండపంలో పిన్నమరాజు నివాస్ వర్మ అధ్యక్షతన జనసైనికుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గెడ్డం బుజ్జి మాట్లాడుతూ గతంలో ఇక్కడ ప్రజారాజ్యం పార్టీలో అతి స్వల్ప మెజిర్టీతో ఓడిపోయామన్నారు. ఆ తరువాత 2014ఎన్నికలలో అనితని గెలిపిసస్తే నియోజకవర్గం ప్రజలను, కార్యకర్తలను మోసం చేసి స్వార్ధపరులకే ప్రాధాన్యతనిచ్చారని విమర్శించారు. వాజయవాడలో జరిగిన సమావేశంలో నక్కా రాజబాబు జనసేనలో చేరారని, పాయకరావుపేట సీటుకి పవన్ కళ్యాణ్ నుండి హామీ లభించిందని తెలిపారు. ఈ సమావేశంలో గెడ్డం చైతన్య, రెడ్డి పవన్ కూమార్, లింగంపల్లి జ్యోతికుమార్, ప్రసాదుల గణేష్, బల్లంకిరాజు, కొత్వాల గణేష్, బాదంపల్లి నాగేష్, లింగంపల్లి నానాజీ, కొప్పిశెట్టి శంకర్, అప్పికొండ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



డైట్ ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులచే స్వచ్ఛభారత్


తుప్పలు తొలగిస్తున్న డైట్ విద్యార్థులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.యస్.యస్.విభాగం ఆధ్వర్యంలో తమ దత్తత గ్రామాలైన కొండ కొప్పాక ప్రాంతంలో పరిసరాలను శుభ్రం చేసి అందంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు అంకిత భావంతో వేరు వేరు గ్రూపులుగా ఏర్పడి గ్రామం చుట్టూ నిరుపయోగంగా ఎదిగిన టువంటి కలుపు మొక్కలను, చెత్త చెదారంతో అపరిశుద్ధంగా ఉన్నటువంటి పరిసరాలను శుభ్రపరిచారు. వలంటీర్లు నీటిలో ఏర్పడినటువంటి గుంతలను మట్టితో పూడ్చి గ్రామ ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ గారు మాట్లాడుతూ తమ దత్తత గ్రామాలలో సౌకర్యాలు కల్పించడంలో తమ కళాశాల అన్ని వేళల సహాయ సహకారాలను అందించిటానికి ముందుంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సి.హెచ్.యస్. నాగప్రసాద్ మాట్లాడుతూ దత్తత గ్రామాలలో మా ఎన్.యస్.యస్. వలంటీర్లు జన్మభూమి, మా ఊరు భాగంగా నిర్వహిస్తున్నటువంటి పలు కార్యక్రమంలో ఒకటి అయిన స్వచ్ఛభారత్ పరిసరాల పరిశుభ్రత ద్వారా కొప్పాక లోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాకుండా వారిని భాగస్వాములను చేయడం జరిగిందన్నారు. కళాశాల ఎన్.యస్.యస్. ప్రోగ్రామ ఆఫీసర్ శ్రీ పి.వి. మురళి మాట్లాడుతూ 5వ తారీఖు నుండి నిర్వహిస్తున్నటువంటి స్పెషల్ క్యాంప్‌లో భాగంగా దత్తత గ్రామంలో అవగాహన ర్యాలీలు ప్రభుత్వ పథకాలకు ప్రాచుర్యం, సామాజిక మరియు ఆర్థిక సర్వేలు, హెల్ప్ క్యాంపులు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.యస్.యస్. వలంటీర్లు మరియు అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

సంపద కేంద్రాల నిర్మాణం వేగవంతం

మాకవరపాలెం, న్యూస్‌లీడర్

చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేయాలని డిపిఒ కృష్ణకుమారి ఆదేశించారు. మండలంలోని కొండలఅగ్రహారంలో నిర్మాణం పూర్తి చేసిన సంపద కేంద్రంలో వానపాములు విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మిగిలిన గ్రామాల్లో కూడా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్రంతో గ్రామంలో పారిశుద్యం సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఉదయశ్రీ, ఇన్‌చార్జ్ ఈవోపిఆర్‌డి శివరాం, పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

డిఎస్పీ అనిల్ పులిపాటి సేవలు అభినందనీయం

చింతపల్లి ఏఎస్పీ సతీష్‌కుమార్

చింతపల్లి, న్యూస్‌లీడర్

డిఎస్పీ అనిల్‌పులిపాటి గిరిజనులకు అందించిన సేవలు అభినందనీయమని చింతపల్లి ఏఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. గురువారం రాత్రి బదిలీపై వెళుతున్న డిఎస్పీ అనిల్‌కి సబ్ డివిజన్ పరిధి పోలీసు అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ అనిల్ గిరిజనుల హృదయాల్లో చెరగనిముద్ర వేసుకున్నారన్నారు. అతనిని స్పూర్తిగా తీసుకొని గిరిజనులతో మంచి సంబంధాలు కొనసాగిస్తామన్నారు. డిఎస్పీ అనిల్ మాట్లాడుతూ చింతపల్లిలో రెండేళ్లు ఎలా గడిచి పోయాయో తెలియలేదన్నారు. మావోయిస్టులపై చాలెంజ్‌గా పని చేశామన్నారు. రెండేళ్లలో 200 మిలీషియా సభ్యులను లొంగుబాటు చూపించామన్నారు. మావోయిస్టు అగ్రనేతల ఐదుగురిని అరెస్టు చేశామన్నారు. చేయూత, ఉజ్వల కార్యక్రమాల ద్వారా 300 మంది ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించానన్నారు. అనంతరం అనిల్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవడం మచ్చుమ్మ, టీడీపీ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ సాగిన దేవుడమ్మ, సిఐలు చంద్రశేఖరరావు, నారాయణరావులు, సీఆర్పీఎఫ్ ఏసి పాపారావు, ఎస్ఐలు రమేష్, చంద్రశేఖర్, విభూషణ్‌రావు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్

అన్నూర్ ప్లేస్కూల్‌లో సంక్రాంతి వేడుకలు

ఎన్ఏడీ,న్యూస్ లీడర్: జీవీఎంసీ 40 వ వార్డు పరిధి పార్వతీ నగర్ వద్ద నున్న అన్నూర్ ప్లే స్కూల్ లో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .చిన్నారులు హరి దాస్ వేష ధారణలో కనువిందు చేశారు . వేడుకల్లో బాగంగా చిన్నారుల చే ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు . కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఫరీద్ , ప్రిన్సఫల్ షహరత్ బీబీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.



విశాఖపట్నం
శనివారం12-1-2019

వైసీపీ ఆధ్వర్యంలో 'నిన్ను నమ్మం బాబు' నిరసన కార్యక్రమం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద యువజన విభాగం అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో యువత అంతా పెద్ద ఎత్తున చేరుకుని నిన్ను నమ్మం బాబు అనే నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి రేపు 2019 ఎన్నికల తర్వాత కాబోయేటటువంటి తాజా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గార ఉద్దేశిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యావత్తు ఉన్నటువంటి యువతరాన్ని పూర్తిగా మోసం చేసి నమ్మించి నయవంచన గురిచేసి భవిష్యత్తును అంధకారంలో నెట్టేసినటువంటి ముఖ్యమంత్రిని చంద్రబాబు నాయుడు గారిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి యువత అంతా కూడా ఏకతాటిపైకి వచ్చి నిన్ను నమ్మం బాబు అంటూ ఏకరవు పెడుతున్నారు అని చెప్పి సందర్భంగా తెలియజేశారు 2014 ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం అంటూ నిరుద్యోగ భృతి అంటూ ప్రత్యేక హోదా 15 ఏళ్లు అంటూ ఇలాగ యువత అందరిని కూడా ఆశల పల్లకి ఎక్కించి ఎన్నికల తర్వాత అధికారాన్ని చేపట్టి యువతరాన్ని పాతాళంలోకి నెట్టేసినటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా విరుచుకు



గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న వైకాపా నాయకులు

పడ్డారు ఈ కార్యక్రమంలో పద్మ రెడ్డి, నంబలా ఈశ్వ రరావు, వినోద్, జీలకర్ర నాగేంద్ర, తుళ్ళి చంద్రశేఖర్, గుత్తుల నాగభూషణం, దిలీప్, రమణారెడ్డి, గోవింద్,శ్రీనివాస్ భాస్కర్,ఆర్.సత్య, బోర రవికుమార్ రెడ్డి, పోరాపు భాస్కర్, బులెట్ రవి, చిప్పల చందు, మూర్తి, నాగిరెడ్డి, పాల్గొన్నారు.

బుద్ద శ్రీనివాసరావు మృతి పార్టీకి తీరని లోటు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సిపిఎం పార్టీ అనకాపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ బుద్ద శ్రీనివాసరావు అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం నివాళ్ళు అర్పించారు. ఆయన మృతికి సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాసరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా, ప్రజాకళారునికి ప్రజలను చైతన్యపరుస్తూ ఉద్యమాలను నిర్వహించారన్నారు. విశాఖ జిల్లాలో వున్న జానపద కళాకారులను ఒక వేదిక మీదికి తీసుకు రావడానికి ఎనలేని కృషి చేశారన్నారు. జానపద కళాకారులను ప్రభుత్వం గుర్తించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని నినదించారన్నారు. తన స్వగ్రామం బట్టపూడిలో జరిగిన అంతిమ యాత్ర, అంత్యక్రియల్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరావు, బి.ప్రభావతి, డి.వెంకన్న, జిల్లా కమి టీ సభ్యులు జి.నాయనబాబు, ఎ.బాలకృష్ణ, ఆర్.శంకరావు వి.వి.శ్రీనువాస రావు, ఆర్.ఎస్.ఎన్.మూర్తి, ఆర్.రాము, గనిశెట్టి సత్యన్నారాయణ, కె.ద్రా క్షాయణి, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కె.త్రిమూర్తులరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు భాషా, సీనియర్ నాయకులు అరుణ్‌జీ, గుర్రం రమణ, సన్యా సిరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్.శివాజీల పాటు పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళ్ళు అర్పించారు.



నివాళులర్పిస్తున్న సీపీఎం పార్టీ నేతలు

మహిళా కళాశాలలో విశ్వ హిందీ దివస్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక జైలురోడ్డు ప్రాంతంలో వున్న ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణంలో విశ్వ హిందీ దివస్‌ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శోభారాణి అధ్యక్షతన చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో నేడు హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు. హిందీ విభాగాదిపతి డాక్టర్ కర్రిసుధ మాట్లాడుతూ ప్రవాస భారతీయుల ద్వారా హిందీ భాష వ్యాప్తి చెందుతోందన్నారు. హిందీ భాష ఆవశ్యకతను అధ్యాపకులు, విద్యార్థినులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో



సమావేశ:లో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. పి.వి.రమణారెడ్డి, ఎజీఓ ఎస్వీఎస్ ప్రసాద్, ఐక్ కో ఆర్డినేటర్ ఆర్.మంజుల తప్రదదితరులు పాల్గొన్నారు.

180 లీటర్ల సారా స్వాధీనం

పార్వతీపురం, న్యూస్ లీడర్ : అక్రమంగా రవాణా చేస్తున్న సారాను స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ ఎస్. విజయ్ కుమార్ తెలిపారు. ఒడిశాలో నిజయకోట గ్రామానికి చెం దిన కద్రక లక్ష్మణ,మండంగి రామయ్య, మండంగి సీతయ్య, మండలంలోని పిల్లి గుడ్డి వలస గ్రామానికి చెందిన కంద్రిక రవి 8 ప్లాస్టిక్ క్యాన్ల లో క్యాన్లతో 180 లీటర్లు సార రవాణా చేస్తుండగా పట్టుకున్నామన్నారు. జయ కోటకి చెందిన లక్ష్మణ, సీతయ్య, రామయ్య తప్పించుకున్నారని, రవి ఒక్కడే పట్టుబడ్డాడని సి. ఐ. తెలిపారు. ఈదాడులలో ఎస్. ఐ. రాజశేఖర్, హెచ్. సి. శ్రీనివాసరావు, కానిస్టేబుల్స్ శంకర్రావు, చంద్రశేఖర్, జగన్నాధం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

10శాతం రిజర్వేషన్ మోడీ సంక్రాంతి కానుక

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అగ్రవర్ణ నిరుపేద కుటుం బాలకు ప్రధాని నరేంద్రమోడీ 10 శాతం రిజర్వేషన్ సంక్రాంతి కానుకగా బీజేపీ మెడికల్‌సెల్ ఏపీస్టేట్ కన్వీనర్, మహారాణి పేట ప్రకృతి చికిత్సాలయం ఉపాధ్యక్షుడు ఆర్ రవికుమార్ అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ అగ్రవర్ణ కుటుంబాల అభివృ ద్ధిని, వారి ఎదుగుదలను దృష్టిలో ఉంచుకొని 10శాతం రిజర్వేషన్ కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ రిజర్వేషన్ కారణంగా భారత్‌లోని అగ్రవర్ణ యువత, విదేశాలకు వలస వెళ్లకుండా భారత్ లోనే వారి మేధా సంపత్తితో దేశాభివృద్ధికి పాటుపడతారన్నారు. ఈ రిజర్వేషన్ బిల్లు కు లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా ఆమోదం తెలిపార న్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడా కారిణి శిష్టా శ్రీలక్ష్మి, జెఎస్ఎ మౌనిక, మహేష్, చాతుర్య, జి.మైథిలి, రంజని, రక్షిత్, కాత్యాదుర్గ, దేవి, రమణ, దుర్గాదేవి పాల్గొన్నారు



శ్రీ గౌరీ సేవా సంఘం నూతన కార్యవర్గం

ఎన్ఏడ్,న్యూస్ లీడర్ :స్థానిక జీవీఎంసీ 40 వ వార్డు పరిధి శ్రీ గౌరీ సేవాసంఘం నూతన కార్యవర్గం ఎంపికయ్యారు .ఈమేరకు సంఘ కార్యాలయంలో ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహించారు .అధ్యక్షుడిగా సదరం అప్పారావు ఉపాధ్య క్షులుగా సదరం శ్రీనివాసరావు (పెదబాబు) ప్రధాన కార్యదర్శి గా సదరం.భీమేశ్వరరావు (బుజ్జి),ఉపా కార్యదర్శులు గా వేగి. అచ్చుత్ రావు, కోశాధికారి:సదరం. రామారావుఆడిటర్: సదరం అప్పల రాజు సంఘం కోఆర్డినేటర్: వేగి. సత్యనారాయణ ఆలయ కమిటీ చైర్మన్: చదరం.అప్పారావు సహాయక చైర్మన్స్: సదరం. వరహానరసింహం సదరం ఈశ్వరరావు, మళ్ళ. శ్రీనుఆర్గనైజింగ్ కార్యదర్శులు: వేగి.నూక రాజు, సరగడం గంగు నాయుడు, సూరిశెట్టి. తాతాజీ, వేగి.సురేష్, ఆళ్ల. శివ, బొడ్డేటి. శ్రీను, రాపేటి సత్య బాను, కాళ్ళ. నరసింహరాజు, సదరం. విశ్వేశ్వరరావు, కొయిలాడ. రాజు ఎంపికయ్యారు .

వృద్ధులకు రేషన్ సరుకులు పంపిణీ



వృద్ధులకు సరుకులు అందజేస్తున్న కమిటీ సభ్యులు

ఎన్ఏడ్,న్యూస్ లీడర్ : స్థానిక జీవీఎంసీ 40 వార్డ్ పరిధి శ్రీ గౌరీ సేవా సంఘం మర్రి పాలెం వారి ఆధ్వర్యంలో పేద వృద్దులకు రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది .ఈ మేరకు సంఘ అధ్యక్షులు పాలక మండలి ఈ సరుకులు పంపిణీ చేశారు .ఈ రేషన్ సరుకుల్లో కందిపప్పు బియ్యం ఇవ్వడం జరిగింది .ప్రతి నెలా పలు సేవా తత్పరత కార్యక్రమాలు సంఘ ఆధ్వర్యములో జరుగుతాయని సంఘ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చదరం అప్పారావు ,కామేశ్వరరావు ఎస్ .శీనుఎస్. బుజ్జి , వి. సత్యనారాయణ, కే .నర్సింగ్ రావు, ఎస్ . కిషోర్, మల్ల . శీను మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుద్యోగులు పరిశ్రమల పట్ల అవగాహన పెంచుకోవాలి

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ ప్రభుత్వం పారిశ్రామిక విధానంపై అధిక ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో ప్రతి ఒక్క నిరుద్యోగి పరిశ్రమలు పట్ల అవగాహన పెంచుకోవాలని అలాగే జన్మభూమి - మా ఊరు కార్యక్రమా లు ద్వారా ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కారం చేస్తా మని మండల తహశీల్దార్ వానశివబ్రహ్మానందం అన్నా రు. మండలంలోగల పెద్దబమ్మిడి, ఎత్తురాళ్ళపాడు పం చాయతీల్లో నిర్వహించిన 6వ విడత జన్మభూమి - మన ఊరు కార్యాక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్ర భుత్వం తాగునీరు, గ్రామాలకు రహదారుల సౌకర్యం, సాగునీటివనరుల అభివృద్ది పెద్ద ఎత్తున చేయటం జరుగుతుందన్నారు. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయిలు ఖర్చు చేస్తుందన్నారు. గ్రామాల్లో ఎక్కడైన మౌళిక సమస్యలు ఉంటే సంబందిత అధికారులకు తెలియజేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను, వాటితో పాటు చంద్రన్న సంక్రాతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శిమ్మ పాపారావు, మాజీ సర్పంచ్ శిమ్మ నారాయణరావు, వ్యవసాయాధికారి ఎన్. శ్రీనివా సరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ ఎన్. కనకేశ్వరరావు, ఐసీ డీఎస్ పీఓ అనురాధ, సర్పంచ్ అన్నెపు తులసీబాయ్, సీఎస్‌డీటీ బైరీ. రాజు, విద్యుత్ శాఖ ఏఈ ఎం. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్ధార్ శివ బ్రహ్మానందం

క్రిస్టియన్ సోదరుల ఆత్మీయ పలకరింపు

గోపాలపట్నం,న్యూస్‌లీడర్ విశాఖ పశ్చిమ నియోజవర్గం 68వ వార్డు తెలుగుదేశం కార్యాలయంలో ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పి విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేసి క్రిస్టియన్ సోదర లకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ఘన బాబు అభినంద నీ యు దు అన్నారు రానున్న ఎన్నికల్లో కూడా ఘన బాబు కి మద్దతిస్తామని గెలిపించి తీరుతామన్నారు మత పెద్దలు అందరితో కలిసి కుటుంబానికి దీవెనలు అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ మా కుటుంబం పట్ల నా పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న మత పెద్దలు అందరికీ ధన్యవాదాలు అన్నారు ఈ కార్యక్రమంలో మత పెద్దలు డేవిడ్ పాల్ జైషువా ప్రభుదాసు శ్రీ కుమార్ శరత్ చంద్ర సత్తిరాజు మూర్తి పట్నాయక్ అలజంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



కేక్ కట్ చేస్తున్న గణబాబు

అక్రమ లాకౌట్‌పై జూట్ కార్మికుల ఆందోళన

నెల్లిమర్ల, న్యూస్‌లీడర్: నెల్లిమర్ల జూట్‌మిల్లు యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. ముందస్తుగా కార్మికులకు, ప్రభుత్వాధికారులకు నోటీసు ద్వారా తెలియజేయకుండా మిల్లు లాకౌట్‌కు యాజమాన్యం సిద్ధపడింది. గురువారం తెల్లవారు జామున యథావిధిగా మిల్లు సైరన్ మోగకపోవడంతో కార్మికుల్లో ఆందోళన మొదలైంది. వెంటనే 'ఏ' షిఫ్టు కార్మికులు మిల్లుగేటు వద్దకు వెళ్లేసరికే లాకౌట్ నోటీసు ప్రధాన గేటుకు ఉండటంతో కార్మికులు చేసేదీ ఏదిలేక వెనుదిరిగారు. రెండు వారాలుగా స్పిన్నింగ్ డిపార్టుమెంట్‌లో యాజమాన్యం ప్రతినిధులకు, కార్మికులకు తయారీ ఉత్పత్తిపై తలెత్తిన వివాదంపై యాజమాన్యం లాకౌట్ ప్రకటించినట్లు నోటీసులో జారీ చేశారు. కార్మికులు, యూనియన్ ప్రతినిధులు మిల్లు యాజమాన్యానికి సహకరించలేదని పేర్కొన్నారు. అనునిత్యం నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు నోటీసులో వెల్లడించారు. స్పిన్నింగ్ విభాగంలో యంత్రాల్లో తయారు చేసిన ఉత్పత్తిని తీసుకొని వెళ్లి వైండింగ్ విభాగంలో చేర్చాల్సిన బాధ్యత కార్మికులకు ఉంది. అదే సమయంలో ఒక నిర్దేశిత ప్రాంతంలో తూనిక యంత్రంపై ఉత్పత్తిని వేసి నివేదికను ఇవ్వాలని కార్మికులకు యాజమాన్యం డిమాండ్ చేసింది. ఈ ప్రతిపాదనకు కార్మికులంతా వ్యతిరేకించారు. వీటితో పాటు బ్యాచింగ్ విభాగంలో ఇద్దరు కార్మికులు కలిపి మూడు యంత్రాలను తప్పనిసరిగా పరిశీలించి ఉత్పత్తిని పెంచాలని యాజమాన్యం వారిపై ఒత్తిడి తీసుకొని వచ్చింది. పైన తెలిపిన కారణాలకు సరైన సమాధానం కార్మికుల నుంచి రాకపోవడంతో మిల్లు లాకౌట్‌కు దారితీసినట్లు యాజమాన్యం పేర్కొంది.

ఈప్రతిపాదనలన్నింటినీ కార్మికు లు తిరస్కరించడంతో మిల్లు లాకౌట్‌కు దారి తీసి నట్లు నోటీసులో వెల్లడించారు. మిల్లు అక్రమ లాకౌట్‌పై జూట్ కార్మికులంతా ఆందోళన చెందుతున్నారు. వెంటనే ప్రభుత్వ స్పందించి బేషరతుగా మిల్లును తెరిపించాలని కార్మికులంతా డిమాండ్ చేశారు.

ఐటీడీఏకు అరుదైన గౌరవం

పార్వతీపురం, న్యూస్‌లీడర్: పార్వతీపురం ఐటీడీఏకు అరుదైన గౌరవం లభించింది. పరిపాలన విభాగంలో నాణ్యమైన సేవలు అందించినందుకు జాయింట్ అక్రిడిటేషన్ సిస్టమ్ ఆఫ్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సంస్థ నుంచి ఐఎస్‌వో 9001:2015 ధ్రువపత్రం లభించిందని కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ గురువారం తెలిపారు. పార్వతీపురంలో గిరిజనుల కోసం ఆరోగ్యం, విద్య, జీవనోపాధులు, మౌలిక వసతులు కల్పించడం, వారి జీవన ప్రమాణ స్థాయి పెంచేలా సేవలు అందుతున్నట్లు ఆ సంస్థ గుర్తించిందని చెప్పారు. గిరిజనులకు సంతృప్తి స్థాయి మించి సేవలు ఉన్నందున ఈ ధ్రువపత్రం జారీ చేసి పంపించారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో ఐటీడీఏ కార్యాలయంలో మార్పులు భారీగా జరిగాయి. కార్యాలయ ఆవరణ సుందరంగా తీర్చిదిద్దారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు, ఉద్యోగులకు సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. అంతర్జాతీయ పాలన ప్రమాణాలకు అనుగుణంగా కార్యాలయ పరిసరాలను కూడా నవీకరించారు. దీంతో రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల కంటే.. సేవలు, సంక్షేమ కార్యక్రమాల్లో పార్వతీపురం ముందు వరుసలో నిలిచింది.

త్రిశూల్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

విజయనగరం, న్యూస్‌లీడర్ : మన సంప్రదాయాలు, కట్టుబాట్లు, అలవాట్లు విద్యార్థులకు తెలియజేసేలా సంక్రాంతి సంబ రాలను స్థానిక ప్రముఖ కంటి వైద్యులు కూరెళ్ళ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక త్రిశూల్ రమణ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. దీనిలో ఏసిటిఓ రమణ మూర్తి, కుసుమంచి ఫౌండేషన్ చైర్మన్ కుసుమంచి సుబ్బారావు, పాఠశాల కరస్పాండెంట్ వి.ఎస్.ఎస్. కుమార్ హాజరై య్యారు. అలాగే విద్యార్థులు వారి తల్లి దండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఆహ్లాదకరంగా సంబ రాలు నిర్వహించారు.





లక్కవరపుకోటలో....

జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా కొట్యాడ జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల్లో ప్రధానోపాధ్యాయుడు ఎస్.అప్పారావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా సంస్కృతి సాంప్రదాయ వేషదారణలో పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలను ఉత్సాహకంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన, కోలాటం కర్రసాము, గంగిరెద్దులు ,హరిదాసు ప్రదర్శనతో పండుగ వాతావరణం నెల కొంది.

ఎక్కడ ఉద్యోగం వస్తే అక్కడకు వెళ్లాలి

ఎంపీ కంభంపాటి హరిబాబు

శృంగవరపుకోట, న్యూస్‌లీడర్ : ఎక్కడ ఉద్యోగం వచ్చినా వెళ్లేందుకు యువత సిద్ధం కావాలని విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు అన్నారు. పట్టణంలోని పెద్ద వీధిలో డాక్టరు వి.పెదసోములు, రమ సామాజిక భవనంలో విశాఖ స్కిల్ డెవలెప్‌మెంటు ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సభలో ఆయన మాట్లాడుతూ ఎనిమిది ప్రభుత్వ రంగ పెట్రోలియం సంస్థలు కలిసి దేశం మొత్తం మీద ఆరు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో ఒకటి విశాఖలో ఉందన్నారు. ఇందులో 27 కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన యువతకు 70 నుంచి 80 శాతం వరకు ఉపాధి లభించిందన్నారు. ఉద్యోగం ఎక్కడ వస్తే అక్కడకు వెళ్లేందుకు సిద్ధంగా లేనివారికి మాత్రమే ఉపాధి దొరకలేదన్నారు. ఉన్న ఊర్లో ఉపాధి అవకాశాలు రావన్నారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ నైపుణ్యం ఉంటేనే ఉద్యోగం వస్తుందన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు సుకురు రామలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు నానిగిరి రమణాజీ, హెచ్‌పీసీఎల్ డీజీఎం కె.నగేష్, ఏజీఎం సీవీఎన్ దాసు, తాజా మాజీ సర్పంచి అంబటి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. విశాఖ నుంచి జగదల్‌పూర్ రైలుకు ఎస్.కోటలో హాల్టు ఏర్పాటు చేయాలని కోరుతూ బాపూజీ సేవాసంఘం వ్యవస్థాపకులు మోపాడ మరియదాసు ఎంపీకి వినతిపత్రం అందించారు.

టిడీపీలో పలువురి చేరిక

సాలూరు, న్యూస్‌లీడర్ : పట్టణంలో పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని సాలూరు తెదేపా నాయకులు ఆర్.పి.భంజ్‌దేవ్, పుర అధ్యక్షురాలవు విజయకుమారిలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆర్.బి.భంజ్‌దేవ్ మాట్లాడుతూ 40 కేసుల్లో నిందితునిగా ఉన్న ప్రతిపక్ష నేత మాటలు ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు కూని శెట్టి భీమా రావు, లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు గొర్లె మాధవరావు పాల్గొన్నారు.

ఎరువుల గోదాంలో సోదాలు

బొబ్బిలి, న్యూస్‌లీడర్ : పట్టణంలోని ఎరువుల గోదాంల్లో సోదాలు నిర్వహించారు. గుర్తింపు పొందిన ఎరువుల డీలర్ల గోదాంల్లో వ్యవసాయాధికారి శ్యామసుందరరావుతో పాటు పలువురు సిబ్బంది సోదాలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. దస్త్రాల మేరకు నిల్వలు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించామని అధికారులు తెలిపారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం ప్రభుత్వం : ఎమ్మెల్యే గణబాబు



మల్కాపురం,న్యూస్‌లీడర్ ప్రజా సంక్షేమమే అభివృద్ది ధ్యేయం తెలుగుదేశం పార్టీ పని చేస్తోందని ప్రభుత్వ విఫ్ పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు మల్కపురం జీవీఎంసి 49వ వార్డు ప్రకాశ్ నగరలో జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో అయన మాట్లాడుతూ అని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తు రాష్ట్ర అగ్రగామిగ నిలబెట్టేందుకు కృషి చేసిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుదే అన్నారు అనంతరం కొత్త రేషన్ కార్డు లు .చంద్రన్న బీమా ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేశారు ఈ కార్యక్రమంలో జోన్ 4 జోనల్ కమిషనర్ అర్ రమణమూర్తి నోడల్ ఆఫిసర్ మనోహర్ మూలగడ తహసిల్దార్ నమ్మి రాజారావు నమ్మి రాజారావు 49 వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేశ్ జీవీఎంసి అధికారులు పాల్గొన్నారు

ఎస్ఎస్ఏ అధికారి పర్యటన

సాలూరు, న్యూస్‌లీడర్ : మండలంలోని నేరెళ్లవలస, సలపరబంద గ్రామాల్లోని నాన్ రెసిడెన్సియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంర్లను ఎస్ఎస్ఏ ఏఎల్ఎస్ సమన్వయకర్త త్రినాధరావు పరిశీలించారు. కేంద్రాన్ని పరిశీలింట సంతృప్తి వ్యక్తంచేసార.స్త్ర నేరెళ్లవలసలో ఎన్ఆర్ఎస్‌టీసి కేంద్రాన్ని కూడా పరిశీలించారు.

మోడల్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

మెంటాడ, న్యూస్‌లీడర్ : మండలంలోని పెదమేడపల్లి 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తామని పాఠశాల ప్రిన్సిపల్ సాయికృష్ణ తెలిపారు.విద్యార్థులు ఆధార్, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, స్టడీ సర్టిఫికేట్ జతచేసి ఫిబ్రవరి 11లోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

యాచక మహిళ, శిశువును చైల్డ్‌లైన్‌కు అప్పగింత

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ కూర్మన్నపాలెం జంక్షన్‌లో ఆరు నెలల పసిపాపను ఎత్తుకుని యాచన చేస్తున్న మహిళను మహిళా శిశు సంక్షేమశాఖ సంచాలకులు వై. సునందా కంటపడగా బాలికను, తల్లిని తన కారులో ఎక్కించుకొని తీసుకొని వచ్చి చైల్డ్‌లైన్‌కు అప్పగించారు. సీడబ్ల్యూసీ ఆదేశాలు మేరకు బాలికను శిశు గృహంలో రక్షణ కల్పించారు. ఈ సందర్భంగా విశాఖ సీడ్ చైల్డ్‌లైన్ జిల్లా కో ఆర్డినేటర్ రాజ్ డేవిడ్ మాట్లాడుతూ నగరంలోని సీడ్ చైల్డ్‌లైన్ 1098 బాలలతో యాచన నిరోధించడానికి అనేక చర్యలు చేపడుతోందన్నారు ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అయినప్పటికీ, చాలా ప్రాంతాల్లో శిశువులను ఎత్తుకుంటూ అనేక మంది యాచించడం విచారకరమన్నారు. ఈ పరిస్థితిని రూపుమాపాల్సిన అవసరం వుందన్నారు. బాల బాలికలకు రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో చైల్డ్‌లైన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలు చంద్రబాబును నమ్మరు

వైకాపా సగర అధ్యక్షులు మళ్ళ

శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; గత ఎన్నికలలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలలో తెదేపా ప్రభుత్వం ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయకుండా, రాష్ట్ర ప్రజలందరినీ మోసం చేసిన ఘనత ఒక్క చంద్రబాబుదేనాని వైకాపా నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ ఆరోపించారు. జీవీఎంసీ 46వ వార్డు శ్రీహరిపురంలో వార్డు వైకాపా అధ్యక్షులు జి.కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ' నిన్ను నమ్మం బాబు ! ' సమావేశంలో ముఖ్య అతిథిగా వైకాపా నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ హాజరయ్యారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ చంద్రబాబు గత ఎన్నికలలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 600 హామీలలో ఎన్ని అమలు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. చట్ట విభజన హామీలు అమలు చేయడంలో కూడా తెదేపా ప్రభుత్వం ఘోర విఫలమైందని ఎద్దేవా చేశారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష యాభైవేల కోట్లను అప్పు చేసిందని, ఈ అప్పు చేసి న కొట్లాది రూపాయాలను ఎవరూ అవసరాలకు ఖర్చు చేశారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ముఖ్యమంత్రిపై ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ మీ ఓటుహక్కు అనే ఆయు ధంతో చంద్రబాబు ప్రభుత్వానికి తగిన గుణపాఠాన్ని చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకా పా నాయకులు కలిదిండి బదీన్రాథ్, దాడి సత్యనా రాయణ, పిల్లా కన్నాబాబు, నూకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమవేశంలో మాట్లాడుతున్న మళ్ల విజయప్రసాద్

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

బాడంగి, న్యూస్‌లీడర్ : మండలంలోని రామభద్ర పురంలో ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శ్రమదానం చేసి గ్రౌండును మట్టితో చదును చేసారు. మొక్కల చుట్టూ మట్టి పోసి నీరు పెట్టారు. వారం రోజులుగా గ్రామంలో ఈ సేవలను విద్యార్థులు చేస్తున్నారు.గ్రామస్తులు వీరిని అభినందించారు.

శ్రీనగర్-జమ్ము జాతీయ రహదారి బంద్



శ్రీనగర్, జమ్ముకశ్మీర్: శ్రీనగర్-జమ్ము జాతీయ రహదారి బంద్ అయింది. ఎడతెగని మంచు వర్షం కారణంగా వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. జవహర్ టన్నెల్‌కు ఇరువైపులా మార్గాన్ని మూసివేశారు. కశ్మీర్ వ్యాలీలో చలిగాలుల తీవ్రత కొనసాగుతుంది. సాధారణ ఉష్ణోగ్రతలు పడిపోయాయి.

కోహ్లి బ్రాండ్ ఏ రూ.1200కోట్లు



ముంబై: టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి వరుసగా రెండో ఏడాది దేశంలో 'మోస్ట్ వాల్యుబుల్ సెలబ్రిటీ బ్రాండ్'గా నిలిచాడు. వివిధ వాణిజ్య సంస్థలకు చేస్తున్న ప్రచారాన్ని లెక్కలోకి తీసుకుంటూ ప్రముఖ గ్లోబల్ వాల్యుయేషన్, కార్పొరేట్ ఫైనాన్స్ సలహాదారు సంస్థ 'డఫ్ అండ్ ఫెల్ఫస్' తాజా నివేదిక ఇచ్చింది. దీని ప్రకారం 18 శాతం పెరుగుదలతో 2018లో కోహ్లి బ్రాండ్ విలువ ఏకంగా దాదాపు రూ.1,200 కోట్లు (170.9 మిలియన్ అమెరికన్ డాలర్లు) అయింది. దీంతో ఈ జాబితాలో భారత కెప్టెన్ అగ్రస్థానం మరింత పదిలమైంది. కోహ్లి గతేడాది నవంబరు వరకు 24 ఉత్పత్తులకు ప్రచారకర్తగా ఉన్నాడు. ఇదే సమయానికి 21 ఉత్పత్తులను ఎండార్స్ చేస్తున్న బాలీవుడ్ హీరోయిన్ దీపికా పడుకోన్ రూ.718 కోట్ల (102.5 మిలియన్ అమెరికన్ డాలర్లు) బ్రాండ్ విలువతో రెండో స్థానం దక్కించుకుంది. బాలీవుడ్ హీరోలు అక్షయ్ కుమార్ (రూ.473 కోట్లు), రణ్‌వీర్ సింగ్ (రూ.443 కోట్లు) మూడు, నాలుగో స్థానాల్లో నిలిచారు.

కోడిపందెం శిబిరంపై పోలీసుల దాడి.. ఇద్దరు మృతి

చిత్తపూరు : కృష్ణా జిల్లా చాట్రాయి మండలం చిత్తపూరు గొల్లగూడెంలో విషాదం చోటుచేసుకుంది. కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమా చారం అందుకున్న పోలీసులు కోడి పందెం శిబిరంపై దాడి చేశారు. పోలీసుల నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తూ ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు నూతిలో పడిపోయి మృతిచెందారు. మృతులు చిట్టూరి శ్రీనివాసరావు(20), మేకల చెన్నకేశవరావు(26)గా గుర్తించారు. పండుగ రోజుల్లో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గోవాడ షుగర్స్ సమస్యలపై

కేంద్రం దృష్టికి తీసుకెళ్తా

మాజీ మంత్రి కొణతాల రామక్రిష్ణ




చోడవరం : గోవాడ చెక్కర కర్మాగారంలో ఉన్న సమస్యలపై ఈ నెల ఆఖరున ఢిల్లీ వెల్లి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అలాగే స్థానిక అనకాపల్లి ఎంపి అవంతి శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతానని మాజీమంత్రి రైతు ఉద్యమ నాయకుడు కొణతాల రామక్రిష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం పలువురు రైతు ప్రతినిధులతో కలిసి గోవాడ షుగర్స్‌లో సందర్శించారు. అనంతరం షుగర్స్ ఎండి కె.ఆర్ విక్టర్ రాజుతో పలు అనుమానాలను, సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గోవాడ షుగర్స్‌లో సుమారు 185 వేలు బస్తాలు నిలువ ఉన్నప్పటికి అమ్మకోవడానికి అనుమతులు లేకపోవడంతో రైతు బకాయిలు కార్మికుల జీతాలు సకాలంలో ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. జనవరి నెలకు కేవలం 11వేల బస్తాలు అమ్మడానికి కేంద్రం ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అయితే ఫ్యాక్టరీ వారు పౌర సరఫరా సేఖకు 20వేల బస్తాలు ఇవ్వాల్సిఉంది. కనీసం దానికైనా అనుమతి ఇస్తే బావుంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. అలాగే బాయిలింగ్ హౌస్ వల్ల రికవరీ తగ్గి నష్టం వస్తుందని సుమారు 10 కోట్లు ఉంటే మరమత్తులు చేయించవచ్చని, కొత్త యంత్రాలు ఏర్పాటు చేసి రికవరీ పెంచేందుకు అవకాశం ఉంటుదన్నారు. అలాగే మొలాసిస్‌లో పంచదార శాతం ఎక్కువగా ఉంటుందని అనుభవజ్ఞులతో పరిశీలన చేయించాలన్నారు. అలాగే రైతులకు గత ఏడాది సప్లైచేసిన చెరుకుకు 67 రూపాయలు చెప్పున చెల్లించాల్సి ఉందని రవాణా చార్జీలు మరో 50 రూపాయలు ఇవ్వాల్సి ఉందని దీంతో రైతులకు 4కోట్లు వరకు ఇవ్వాల్సిఉందన్నారు. ఫ్యాక్టరీలో మొలాసిస్ అధిక నిల్వలపై ఫ్యాక్టరీ ఎండి ని ప్రశ్నించారని అయితే గత కొన్నేళ్ళుగా మడ్డి రూపంలో నిల్వ ఉందని దానిని అమ్మేందుకు ప్రభుత్వ అనుమతి కోరాం అని చెప్పారు. జిల్లాలో ఉన్న నాలుగు సహకార చెక్కెర కర్మాగారాలకు కలిపి అనకాపల్లిలో డిస్టలరీ ఏర్పాటు చేస్తే బావుంటుందని దీనిపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఇవి కాక హుదూద్ తుఫాన్ సందర్భంగా గోవాడ ఫ్యాక్టరీకి నాలుగు వ్యాపార సంస్థలు 1.45లక్షలు సుమారు బకాయిలు ఉందని దీనిలో 55లక్షలు రికవరీ అయిందని ఎండి తెలిపారన్నారు. మిగిలిన బకాయిలు రాబట్టేందుకు న్యాయపరంగా చర్యలు తీసుకోవల్సిఉందని ఆయన తెలిపారు. పంచదార అమ్మకాలపై అనుమతి పెంచితే గోవాడ ఫ్యాక్టరీ ఆర్థికంగా మెరుగుపడుతుందన్నారు. అలాగే పలు అంశాలపై ఎండితో చర్చించి అనుమానాలు నివృత్తి చేసుకున్నామన్నారు. ఏ పార్టీలో చేరుతారని విలేకరులు అడగగా సంక్రాంతి అనంతరం జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో పర్యటించి ముఖ్య నాయకులు అభిమానుల అభిప్రాయం మేరకు చేరుతానని అలాగే త్వరలో ఏటికొప్పాక కర్మాగారాన్ని సందర్శిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్యాక్టరీలో సందర్శించి ఫ్యాక్టరీల పనితీరును పరిశీలించి కార్మికులు, కార్మికనాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చీడికాడ జెడ్‌పిటిసి.సత్యవతి, రైతు నాయకులు పివిజి.కుమార్, అడపాల నర్శింహమూర్తి, కర్రి.తమ్మునాయుడు, బొడ్డేడ సూర్యనారాయణ, కె.డేవిడ్, పి.సునీల్, రాపేటి నాగేశ్వరరావు, తనకల దేముల్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే నిజమైన సంక్రాంతి

టెలి కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

(ప్రత్యేక ప్రతినిధి)



ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయం కృషి, మన పట్టుదలతో దీనిని సాధించాం. విభజన రోజు దిక్కుతోచని స్థితి. ఇప్పుడు అద్భుత ప్రగతి సాధించాం. యావత్ ప్రపంచమే మన దిక్కు చూస్తోంది. ఇది నిజమైన సంక్రాంతి. ఇది రాష్ట్ర అభివృద్ధి సంక్రాంతి. ఇది పేదల సంక్షేమ సంక్రాంతి. ఇంత పెద్ద పండుగ ప్రజలకు చేరువ చేశారు. పాలనా యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు అభినందనలు. 40ఏళ్లలో ఎప్పుడూ లేనంత ఆనందం, సంతృప్తి ఉంది. నిర్మాణంలో వచ్చినంత ఆనందం దేనిలోనూ రాదు. 2014లో కొందరు రాష్ట్రానికి రావడానికి ఆసక్తి చూపలేదు. కొంతమంది మాత్రమే ఏపి వచ్చేందుకు ఆసక్తి. ఏపి బృందాన్ని బలహీన బృందం అన్నారు. ఇప్పుడు ఆ బృందంతోనే అద్భుతాలు సృష్టించాం. దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అత్యున్నత రాష్ట్రం చేశాం. నాలుగేళ్లలో 670అవార్డులే మన కృషికి రుజువు. మీ త్యాగ ఫలితమే ఈ రోజు రాష్ట్రం ఈ స్థాయికి చేరింది. మీ కష్టార్జితం, సమష్టి కృషితోనే రాష్ట్రాభివృద్ధి. అధికార, ఉద్యోగ బృందాన్ని చూసి గర్విస్తున్నాను. గతంలో 9ఏళ్లు ముఖ్యమంత్రిగా నేను ఒక్కడినే పరుగెత్తాను. ఇప్పుడు ఆ విధంగా కాదు. ఒక బృందంగా పరుగు తీస్తున్నాం.అందుకే ఫలితాలు కూడా గొప్పగా సాధిస్తాన్నాం. 16వేల గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం ఒక చరిత్ర. 16వేల గ్రామాభివృద్ధి ప్రణాళికలను అప్ లోడ్ చేయడం రికార్డు. పోలవరం కాంక్రీట్ పనుల్లో గిన్నెస్ రికార్డు సాధించాం. మనకంటె ఇతర రాష్ట్రాలు ముందుకు పోతే నాకు అసూయ. ఆ అసూయనే కసిగా మార్చుకుంటాను. మరింత పట్టుదలతో పనిచేస్తాను. అనుకున్నది సాధించేందుకే మన అసూయ దోహదపడాలి. మన ప్రగతికి ఉపయోగ పడాలే తప్ప ఇతరులకు నష్టం కలగాలని అసూయ పడరాదు. మన ఆర్టీజిని మొన్న టోని బ్లెయర్ ప్రశంసించారు. నిన్న ఈశ్వరన్ అభినందించారు. సింగపూర్‌లో లేని వ్యవస్థకు మనం శ్రీకారం చుట్టాం. 1100పరిష్కార వేదిక ప్రపంచానికే నమూనా. పేదల సమస్యల సత్వర పరిష్కార వేదిక మన ఎల్ ఈడి బల్బులు ఒక వినూత్న ఆవిష్కరణ. నరేగా నిధుల సమీకరణ ఒక ఆవిష్కరణ. ప్రకృతి వ్యవసాయం మరొక ఆవిష్కరణ. ఒక్కరోజులో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు ఒక చరిత్ర. లక్షా 30వేల మంది యువతకు ఉపాధి ఒక చరిత్ర. అదాని రూ.30వేల కోట్లతో డేటా పార్కులు, రూ.40వేల కోట్లతో సోలార్ పార్కులు విశాఖలో వస్తున్నాయి. ప్రకాశంలో కాగితం గుజ్జు పరిశ్రమ వస్తోంది. 50వేల రైతు కుటుంబాలకు ప్రయోజనం.

వయాడక్ట్ మన తారక మంత్రం.

సులభతర వాణిజ్యంలో మనమే ముందున్నాం. భవిష్యత్తులో ప్రపంచ దృష్టి మన డేటా సేవలపైనే ఉంటుంది 7మిషన్లు,5గ్రిడ్ లు,5ఉద్యమాలతో మన ప్రయాణం ప్రారంభం. పట్టుదల పెంచేందుకే నవ నిర్మాణ దీక్ష,మహా సంకల్పం.ప్రజల భాగస్వామ్యం కోసమే జన్మభూమి-మా ఊరు, గ్రామ వికాసం,జలసిరికి హారతి కార్యక్రమాలు. కేంద్రం దేనికీ సహకరించడం లేదు. అయినా మన కష్టంతో ముందుకు వెళ్తున్నాం. చివరి రోజు జన్మభూమిని కూడా విజయవంతం చేయాలి. రేపటినుంచి సంక్రాంతి సంబరాలు నిర్వహించాలి. ఇప్పటివరకు 4,57,007 వినతులు అందాయి. అందులో 3,10,000 తనిఖీ చేశాం, పరిష్కరించాం. 35వేల వినతులు మాత్రమే తిరస్కరణ. మొదటి జన్మభూమికి 40లక్షల వినతులు వచ్చాయి. ఈ జన్మభూమికి 4.5లక్షల వినతులు అందాయి. ప్రజల్లో సంతృప్తి శాతానికి ఇదే రుజువు. వినతుల సంఖ్య తగ్గడమే మన పనితీరుకు నిదర్శనం. అనేక సమస్యలు నాలుగేళ్లలో పరిష్కరించాం.అందుకే ప్రజల వినతులు కూడా తగ్గాయి. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా పనిచేయాలి. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాలి. ప్రపంచంలో అత్యున్నత రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావాలి.

అమెరికా వద్దు.. కెనడా ముద్దు.. పెరుగుతున్న వలసలు

ప్రత్యేక ప్రతినిధి




ట్రంప్ దెబ్బకు అమెరికాకు వెళ్లాలనుకునే భారతీయులకు బ్రేకులు పడ్డాయి. కఠినమైన నిబంధనల మధ్య అమెరికా వెళ్లి - అక్కడ జాతి వివక్షను ఎదుర్కొనే కంటే ప్రత్యామ్నాయం చూసుకుంటే బెటరని చాలామంది ఇండియన్స్ భావిస్తున్నారు. సరిగ్గా ఇక్కడే భారతీయులకు స్వర్గధామంగా కనిపిస్తోంది కెనడా. ఈ మేరకు కెనడా బ్రాడ్ సర్వీస్ ఏజెన్సీకి చెందిన ఇంటెలిజెన్స్ అండ్ ఎనాలిసిస్ విభాగం ఓ నివేదికను బయటపెట్టింది. 2016తో పోల్చి చూస్తే కెనడాకు రావాలనుకునే భారతీయుల సంఖ్య ఏకంగా 310 శాతం పెరిగినట్టు వెల్లడించింది. 2016లో కేవలం 582 మంది కెనడాకు వచ్చేందుకు దరఖాస్తు చేసుకుంటే.. గతేడాది ఈ సంఖ్య 3లక్షల 10వేల మందికి పైగాపెరిగిందని నివేదిక స్పష్టంచేసింది. ఇక్కడ మరో ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. ఇండియా నుంచి సిక్కు జాతీయులు ఎక్కువగా కెనడా వీసాల కోసం దరఖాస్తుచేసుకుంటున్నట్టు ప్రకటించింది సదరు సంస్థ. పంజాబ్ కు చెందిన ఎక్కువమంది సిక్కులతో పాటు హర్యానా - గుజరాత్ - తమిళనాడుకు చెందిన ప్రజల వీసాలు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించింది. భారీగా పెరుగుతున్న వలసలకు సంబంధించి తన విశ్లేషణను కూడా బయటపెట్టింది భారత్‌లో వాయు కాలుష్యం తీవ్రంగా పెరగడంతో పాటు జనాభా - అవినీతి - పరువు హత్యలు ఎక్కువయ్యాయని - దీనికి తోడు మహిళలపై లైంగిక వేధింపులుకూడా ఎక్కువగా ఉన్నాయని నివేదిక పేర్కొంది. వీటికి పుష్ ఫ్యాక్టర్స్ (దేశం నుంచి బయటకొచ్చేందుకు దోహదపడే అంశాలు)గా పేర్కొన్న సంస్థ.. ఇక కెనడాలో పర్యావరణం బాగుండడంతో పాటు అనేక అవకాశాలు - విదేశీ వాణిజ్యం పెరగడం వంటిఅంశాల్ని పుల్ ఫ్యాక్టర్స్ (దేశానికి ఎక్కువమందిని ఆకర్షించే అంశాలు)గా పేర్కొంది. ఈ కారణాల వల్ల ఇండియా నుంచి ఎక్కువమంది ఆశ్రయం కోసం కెనడాకు వస్తున్నట్టు ఇంటిలిజెన్స్ అండ్ ఎనాలిసిస్వి భాగం ఓ నివేదికను వెల్లడించింది. ఈ మేరకు కెనడాకు వచ్చేందుకు నకిలీ పత్రాలు స ృష్టించడం - ఫోర్జరీ చేయడం లాంటి నేరాలు కూడా ఇండియాలో ఎక్కువయ్యాయని పేర్కొంది.

ఏపీలో అదానీ ఇన్వెస్ట్!... మతలబేంటో?

అమరావతి: తెలుగు నేల విభజన తర్వాత 13 జిల్లాలతో కనీసం రాజధాని కూడా లేకుండా ఏర్పడ్డ నవ్యాంధ్ర ఇప్పుడు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ఈ పరిస్థితి నుంచి వీలయినంత త్వరలో రాష్ట్రం కోలుకోవాలంటే... పారిశ్రామిక అభివృద్ధి ఒక్కటే మార్గం. ఆ దిశగా చంద్రబాబు సర్కారు ఓ అడుగు ముందుకూ... రెండడుగులు వెనక్కు అన్న చందంగా వ్యవహరిస్తోంది. ఆర్భాటంగా ప్రత్యేక విమానాల్లో విదేశీయానాలు చేస్తున్న చంద్రబాబు అండ్ కో భారీ టూర్లేస్తున్నా... ఆ మేరకు సరిపడా పెట్టుబడులు మాత్రం రావడం లేదు. ఇక విశాఖ కేంద్రంగా ఇప్పటికే ఓ మూడు సార్లు నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సుల్లో... ఒక్కో సదస్సు ద్వారా రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని డబ్బాలు కొట్టుకున్న బాబు సర్కారు... అందులో ఏ మేరకు గ్రౌండింగ్ జరిగిందన్న విషయాన్ని చెప్పేందుకు జడిసి పోతోంది. ఈ క్రమంలో చంద్రబాబుకు భారీ ఊరటనిచ్చేలా నిన్న ఓ రెండు కీలక సన్నివేశాలు జరిగాయి. వీటిలో గతంలోనే ఒప్పందం కుదిరిన ఏపీపీ పేపర్ ఇండస్ట్రీ మొదటిది కాగా... రెండోది ప్రధాని నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహితుడు గానే కాకుండా గుజరాత్ బీజేపీ వ్యవహారాలతో పాటు బీజేపీకి సంబంధించిన ఇతర రాష్ట్రాల వ్యవహారాలను గుట్టుచప్పుడు కాకుండా మోదీ దూతగా వెళ్లి చక్కబెట్టుకురాగలడని పేరున్న అదానీ గ్రూప్ చైర్మన్ గౌతం అదానీ ఏపీ సర్కారుతో చేసుకున్న భారీ ఒప్పందం రెండోది. ఏపీపీ పేపర్ పరిశ్రమ ప్రకాశం జిల్లాలో ఏకంగా రూ.24000 కోట్లతో ఏర్పాటు కానుండగా...అంతకు మూడింతల పెట్టుబడితో విశాఖ జిల్లాలో అదానీ ఓ రెండు పరిశ్రమలు పెట్టనున్నారు. అదానీ గ్రూప్ ఇందుకోసం ఏకంగా రూ.70 వేల కోట్ల పెట్టుబడి పెడుతోంది. ఈ రెండు పరిశ్రమలు ఏపీలో భారీగానే ఉద్యోగావకాశాలను సృష్టిస్తాయి. ఏపీ ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఈ తరహా పరిశ్రమలు మరిన్ని రావాల్సి ఉంది. దీనిని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందే. అయితే ఇప్పుడు చర్చ అంతా... మోదీ సన్నిహితుడిగా ఉన్న అదానీ... పిలవకుండానే ఏపీకి వచ్చి బాబు ముందు ప్రత్యక్షమవడంతో పాటుగా ఏకంగా రూ.70 వేల కోట్ల పెట్టుబడితో ఏపీలో పరిశ్రమ పెట్టనున్నట్లు ప్రకటించడం ఆ వెంటవెంటనే చంద్రబాబు సర్కారుతో ఒప్పందం చేసుకోవడంపై చర్చ జరుగుతోంది. గడచిన ఎన్నికల్లో బీజేపీ - టీడీపీ కలిసే పోటీ చేసినా... నాలుగేళ్ల పొత్తును చంద్రబాబు సింగిల్ గోలో పగులగొట్టేశారు. అంతేకాకుండా ఏపీకి పెట్టుబడులు రాకుండా మోదీ సర్కారు అడ్డుకట్ట వేస్తోందని చంద్రబాబు సర్కారు నిత్యం ఆరోపిస్తూనే ఉంది. మరి అలాంటి మోదీ... తనకు అత్యంత సన్నిహితుడైన అదానీ... ఏపీలో రూ.70 వేల కోట్ల పెట్టుబడి పెడుతుంటే చూస్తూ ఊరుకుంటాడా? బాబు అంచనా ప్రకారం అయితే అది దుస్సాధ్యమే. మరి అదానీ గ్రూప్ ఏపీతో భారీ ఒప్పందం చేసుకుంది కదా. మరి ఏపీపై - ప్రత్యేకించి చంద్రబాబుపై మోదీకి ఏమీ కోపం లేదనే అనుకోవాలా? అయినా మోదీ - చంద్రబాబుకు రాజకీయాలు కావాలి గానీ... అదానీకి ఎందుకు? తను ప్రముఖ పారిశ్రామికవేత్త కదా. ఎంతటి పారిశ్రామికవేత్త అయినా... మోదీకి అత్యంత సన్నిహితుడిగా ఉన్న అదానీ.... ఇప్పుడు మోదీకి బద్ధ విరోధిగా మారిపోయిన చంద్రబాబు పాలనలో ఉన్న స్టేట్ లో పెట్టుబడి... అది కూడా ఆ రాష్ట్రానికి ఇప్పటిదాకా రానంత పెద్ద పెట్టుబడి పెట్టడమంటే మాటలు కాదు కదా. దీని వెనుక మోదీ వ్యూహం ఏమైనా ఉందా? అన్న కోణంలో విశ్లేషణలు సాగుతున్నాయి. మరోవైపు చంద్రబాబుకు కూడా దేశంలో పలు రాష్ట్రాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సంబంధాలుంటాయి కదా. ఆ సంబంధాల్లో అదానీ గ్రూపు ఉండరాదన్న నియమం ఏమీ లేదు కదా. ఏది ఏమైనా... బీజేపీ టీడీపీలు బద్ధ శత్రువుల్లా పోట్లాడుకుంటున్న ఈ కీలక తరుణంలో... ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ తరహా పెట్టుబడి రావడంపై నిజంగానే ఎవరి కోణంలో వారు చర్చించుకుంటున్నారు.

లోక్‌సభ ఎన్నికల కోసం కేసీఆర్ వ్యూహం



హైదరాబాద్: ఎన్నికలంటే యుద్ధంలా భావించి శత్రువులను కకావికలం చేస్తున్న టీఆర్ ఎస్ పార్టీ మళ్లీ మొదలెట్టింది. ఎన్నికలు ముగిసి నెలరోజులు కాకుండానే పార్లమెంటు ఎన్నికలపై కసరత్తు షురూ చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయాన్ని సొంతం చేసుకున్న టీఆర్ ఎస్ అదే ఊపులో పార్లమెంట్ ఎన్నికలను క్లీన్ స్వీప్ చేయాలని యోచిస్తోంది. ఈ మేరకు లోక్ సభ ఎంపీ టికెట్ల ఖారారు పై కసరత్తు మొదలు పెట్టింది. ఇప్పటికే సిట్టింగ్ లందరికీ ఎంపీ టికెట్లు ఖాయమని టీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ కేటీఆర్ లు ప్రకటించిన సంగతి తెలిసిందే.. హైదరాబాద్ ఎంపీ సీటును ఇప్పటికే ఎంఐఎంకు వదిలేసిన టీఆర్ ఎస్ ఇప్పుడు హైదరాబాద్ శివారున ఉన్న సికింద్రాబాద్ మల్కాజ్ గిరి ఎంపీ సీట్ల పై ఫుల్ ఫోకస్ పెట్టింది. మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి ఇటీవల ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. దీంతో ఆ సీటు ఖాళీ అయ్యింది. అక్కడ మరో అభ్యర్థి కోసం టీఆర్ ఎస్ వేట ప్రారంభించింది. సికింద్రాబాద్ లో గడిచిన సారి దత్తాత్రేయ బీజేపీ నుంచి గెలిచారు. ఆ సీటును కైవసం చేసుకోవడంతోపాటు మల్కాజిగిరి లోక్ సభను గెలిచేందుకు అక్కడ ఉన్న సెటిలర్లకు గాలం వేయాలని టీఆర్ ఎస్ స్కెచ్ గీసింది.. మల్కాజిగిరి సికింద్రాబాద్ పరిధిలో సెటిలర్లు ఎక్కువగా ఉండడంతో ఈసారి వారికే టికెట్ ఇవ్వాలని టీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ దాదాపు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. గడిచిన జీహెచ్ ఎంసీ ఎన్నికలు ఈ దఫా అసెంబ్లీ ఎన్నికల్లో సెటిలర్లు అంతా టీఆర్ ఎస్ కే పట్టం కట్టారు. ఏపీ సీఎం చంద్రబాబు సెటిలర్లు ఉన్న నియోజకవర్గాల్లో ఎన్ని కుట్రలు కుతంత్రాలు ఎన్నికలు ఎత్తులు వేసినా.. బలమైన అభ్యర్థులను నిలబెట్టి ప్రచారం చేసినా సెటిలర్లంతా గులాబీ పార్టీనే ఆదరించి గెలిపించారు. దీంతో సెటిలర్లంతా మనవైపే ఉన్నారని గ్రహించి గులాబీ బాస్ ఇప్పుడు వారికి అండగా ఉండేందుకే సికింద్రాబాద్ మల్కాజిగిరి ఎంపీ సీట్లను సెటిలర్లతోనే భర్తీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. సికింద్రాబద్ ను కమ్మ సామాజికవర్గానికి మల్కాజిగిరిని బీసీ సామాజిక వర్గానికి ఇవ్వాలని కేసీఆర్ డిసైడ్ అయినట్లు సమాచారం. ఆ సెటిలర్ల వడపోతను కేటీఆర్ కు అప్పగించినట్లు తెలిసింది.

ఏపీ హైకోర్టు తొలి కేసు గెలిపించిన ఘనత ఎస్‌ఏ రజాక్‌దే


ఏపీబీసీఎల్ విషయంలో కేసు వాదించిన న్యాయవాది



విశాఖపట్నం, న్యూస్‌లీడర్

ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు ఏర్పాటైన తరువాత తొలిసారిగా న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులో కేసు వాదించిన న్యాయవాదిని అందరూ విస్మరించడం గమనార్హం.ఆంధ్రప్రదేశ్ బేవరేజీ కార్పొరేషన్ (ఏపీబీ సీఎల్)ఎంఎఫ్ ఎల్ హమాలీల సంఘం ఈ కేసు హైకోర్టులో అప్పీలు వేసింది.ఉమ్మడి రాష్ట్రంగా వున్నప్పటి నుంచి ఈ కేసు కోర్టులో నడుస్తోంది. అయితే ఈ కేసును ప్రముఖ న్యాయవాది ఎస్‌ఏ రజాక్ ఈ కేసు త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా దోహదపడ్డారు.అయితే తొలి తీర్పు వెలువడిన వెంటనే తీర్పు ఇచ్చిన న్యాయవాదులను, పిటిషన్ వేసిన హమాలీ సంఘం నాయకుల పేర్లు బయటకు వచ్చాయే తప్పా, ఈ కేసు వాదించి తన ప్రతిభా పాటవాలు చూపిన న్యాయవాది రజాక్‌ను అందరూ మరిచిపోవడం పట్ల పలువురు అవాక్కవుతున్నారు.ఇటీవల ఏపీ హైకోర్టులో మధ్యం గుడౌన్లలో 40శాతం మంది హమాలీలను కొత్త గుడౌన్లలో పనిచేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ వేసిన పిటిషన్ విచారణకు రావడం, ఏపీ హైకోర్టు తొలి తీర్పు దీనిపై చెప్పిన సంగతి తెలిసిందే.విజయవాడ, గొల్లపూడిలో ఏపీబీసీఎల్ మద్యం గుడౌన్‌ల్లో ప్రవేశాలకు సంబంధించి హమాలీల సంఘం ఎ. సతీష్ ఈమేరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే ఈ కేసును ప్రముఖన్యాయవాది రజాక్ వాదించారు. ఈమేరకు కేసు వాదనలు విన్న న్యాయస్థానం ఇటీవల ఆ అప్పీల్‌ను కొట్టివేసిన సంగతి తెలిసిందే. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్, న్యాయమూర్తి జస్టిస్ మల్లవోలు సత్యనారాయణతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే ఈ కేసు విషయంలో ప్రధాన భూమిక పోషించిన హైకోర్టు న్యాయవాది ఎస్‌ఏ రజాక్ పేరు బయటకు రాకపోవడం విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి కలిగించిన ఈ కేసుకు సంబంధించి తీర్పు చెప్పినవారు, పిటిషనర్ల పేర్లు బయటకు వచ్చాయి,తప్పా న్యాయవాది పేరు బయటకు రాకపోవడం విశేషం. అయితే కొందరు మాత్రం దీన్ని ప్రశ్నిస్తున్నారు. మీడియాలో కూడా ఆయన పేరు బయటకు రాలేదు.దీంతో సర్వత్రా చర్చనీయాంశం అయింది.

కమ్యూనిస్టు నేత శివరామిరెడ్డి కన్నుమూత



హైదరాబాద్: సీనియర్ కమ్యూనిస్ట్ నాయకుడు, కడప జిల్లా కమలాపురం మాజీ ఎమ్మెల్యే నర్రెడ్డి శివరామిరెడ్డి(97) యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గురువారం శివరామిరెడ్డి బ్రెయిన్ డెడ్‌కు గురికావడంతో ఆయనను వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించినట్లు ఆస్పత్రి వైద్యులు డా.గురుప్రసాద్ మీడియాకు తెలిపారు. గతవారం తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన శివరామిరెడ్డికి గుండె సంబంధిత ఆపరేషన్ జరిగింది.


తొలితరం ప్రజాప్రతినిధి..

వైఎస్సార్ జిల్లా గడ్డం వారి పల్లెలో 1922 ఫిబ్రవరి 25న పుట్టిన నర్రెడ్డి శివరామిరెడ్డి స్వాతంత్ర్య సమరయోధులు, కమ్యూనిస్టు నాయకులు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చట్టసభకు ఎన్నికైన తొలితరం ప్రజాప్రతినిధుల్లో ఒకరు. 1957లో కమలాపురం పులివెందుల ఉమ్మడి నియోజకవర్గం సీపీఐ ఎమ్మెల్యేగా శివరామిరెడ్డి ఎన్నికయ్యారు. గతంలో సీపీఐ కడప జిల్లా కార్యదర్శిగా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఆయన పనిచేశారు. రైతులోకం, అరుణోదయ పత్రికలకు సంపాదకులుగా పనిచేశారు. వెనుకబడిన రాయలసీమ పురోగతి ప్రాజెక్టుల నిర్మాణంతో సాధ్యమని భావించి ఉద్యమబాట పట్టారు. 1996లో గండికోట ప్రాజెక్టు శంకుస్థాపన కోసం ఆయన నాటి కడప కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేశారు. సాక్షితో పాటు పలు పత్రికలకు వ్యాసాలు రాసి గుర్తింపు పొందారు.

వైఎస్ జగన్ సంతాపం

సీనియర్ కమ్యూనిస్ట్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే నర్రెడ్డి శివరామిరెడ్డి మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంతాపం తెలిపారు. శివరామిరెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి



రంగారెడ్డి : తెల్లవారుజామున ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. కారు అదుపు తప్పి అంబులెన్స్‌ను ఢీ కొట్టిన ఘటనలో ముగ్గురు మ ృతి చెందగా నలుగురి పరిస్థితి విషమంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఈ తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రావిరాల ఓ ఆర్ఆర్ ఎక్సిట్ 13 అవుటర్ రింగ్ రోడ్డుపై శంషాబాద్ నుంచి బొంగులూరు వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి ఏలూరు నుంచి ఓ రోగిని ఆసుపత్రికి తీసుకు వస్తున్న అంబులెన్స్‌ను ఢీ కొట్టింది. దీంతో అంబులెన్స్‌లో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురి పరిస్థితి విషమంగా మారింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు.

ఆ సీఎం ఏడ్చారట..



బెంగళూరు: కక్కు వచ్చినా.. కళ్యాణం వచ్చినా ఆగలేమంటారు.. ఇప్పుడు కర్ణాటక సీఎం కుమార స్వామిదీ అదే పరిస్థితి. ఆయన భావోద్వేగాలను అణుచుకోలేకపోతున్నారు. సీఎం అన్న సోయి మరిచి చిన్న పిల్లాడిలా కన్నీళ్లు పెట్టుకుంటున్నాడు. పొత్తుల ఎత్తుల్లో లక్కీగా సీఎం అయిన కుమారస్వామిని మిత్రపక్షం కాంగ్రెస్ చెడుగుడు ఆడుకుంటోంది. వాళ్ల కోరికలు తీర్చలేక.. కుర్చీని కాపాడుకోలేక కుమార స్వామి కళ్లనీళ్లు పెట్టుకుంటున్నారు. నెలకిందట ఇలాగే ఏడ్చేసిన కుమారస్వామి.. తాజాగా మరోసారి కన్నీళుపెట్టుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇంతకీ ఆయన ఈసారి ఎందుకు కన్నీళ్లు పెట్టుకున్నాడో తెలుసా.? కుమారస్వామిని మిత్రపక్షం కాంగ్రెస్ లెక్క చేయడం లేదన్న బాధతో ఆయన ఏడ్చేశాడట.. జేడీఎస్ నేతలందరూ ఇప్పుడు కాంగ్రెస్ తమను పట్టించుకోవడం లేదని వాపోతున్నారట..జేడీఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల సమావేశంలో ఈ ప్రస్తావన వచ్చింది. సీఎం కుమారస్వామితో కాంగ్రెస్ నేతలు బలవంతంగా సంతకాలు చేయించుకుంటున్నారని.. వేరే దారి లేక కాంగ్రెస్ నేతలు చెప్పినట్టు చేయాల్సి వచ్చిందని కుమారస్వామి భావోద్వేగానికి గురై జేడీఎస్ ఎమ్మెల్యేల ముందర కన్నీళ్లు పెట్టుకున్నారు. కుమారస్వామి ఏడుపు చూసి కాంగ్రెస్ పై వేచి చూద్దామని.. తీరు మారకపోతే ఆలోచిద్దామని సమావేశానికి హాజరైన జేడీఎస్ అధినేత మాజీ ప్రధాని దేవెగౌడ సూచించినట్టు సమాచారం. కుమారస్వామి ప్రజలతో బహిరంగ సభల్లో మాట్లాడేటప్పుడు తనది మైనారిటీ ప్రభుత్వం ఏం చేయలేకపోతున్నానంటూ వరుసుగా కన్నీల్లు పెట్టుకుంటున్నారు. నెల కిందటే ఏడ్చేశారు. ఇప్పుడు మరోసారి కన్నీళ్లు పెట్టుకోవడంపై నెటిజన్లు కన్నడ ప్రజలు సెటైర్లు వేస్తున్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
శనివారం 12-1-2019

జర్నలిస్టుల సంక్షేమ బాధ్యత ప్రభుత్వాలదే

ఘనంగా వీజేఎఫ్ ఇంటర్మీడియా స్పోర్ట్స్ ముగింపు వేడుకలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సమాజం కోసం నిరంతరం పాటుపడుతున్న జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అనకాపల్లి లోక్‌సభ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పోర్టు స్టేడియంలో వీజేఎఫ్, సీఎంఆర్ ఇంటర్మీడియా స్పోర్ట్సు మీట్ ఫైనల్స్‌కు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సంక్షేమానికి ప్రభుత్వాలు కృషిచేయాలన్నారు. విద్య, వైద్యంతో పాటు జర్నలిస్టుల కుటుంబాలను కూడా ఆదుకునే విధంగా ప్రభు త్వాలు దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్న దన్నారు. ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయింపు ప్రక్రియ కూడా చురుగ్గా సాగు తోందన్నారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి. నాగేశ్వరరావు, సెంచూరియన్ వర్సిటీ ఉపకులపతి ఆచార్య జీఎస్ఎన్ రాజు, ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ హెచ్.వై. దొర మాట్లాడుతూ జర్న లిస్టులతోనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీ యమన్నారు. వీజేఎఫ్ చేపడుతున్న కార్యక్రమాలు దేశంలోనే ముందు వరుసలో వున్నాయన్నారు. వైసీపీ నాయకులు ఎంవీవీ సత్యనా రాయణ, ఉత్తర నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కె.కె.రాజు మాట్లాడుతూ క్రీడలు వలన మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సుమారు 10 రోజులు పాటు జర్నలిస్టులు క్రీడలు నిర్వహించడం వలన వారిలో కూడా ఆత్మవిశ్వాసం నెలకుంటుందన్నారు. కార్యక్రమా నికి అధ్యక్షత వహించిన వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈ నెల 3 వ తేదీ నుంచి 11 వరకు ఇండోర్, అవుట్‌డోర్ స్పోర్ట్సు నిర్వహించామ న్నారు. సుమారు 400 మంది జర్నలిస్టులు ఇందులో పాల్గొన్నారన్నారు.

అందరి సహకారంలో ఆయా కార్య క్రమాలు నిర్వహించామన్నారు. వీజేఎఫ్ కార్యదర్శి ఎస్. దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడలతో పాటు ఇంటర్మీడియా స్పోర్ట్సు నిర్వహించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. వీజేఎఫ్ ఉపాధ్యక్షులు నాగరాజు పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అతిథులను వీజేఎఫ్ పాలక వర్గం ఘనంగా సన్మానించింది. ముగింపు వేడుకల్లో డీఈఓ లింగేశ్వరరెడ్డి, ఈపీడీసీఎల్ డైరక్టర్లు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ కుమార్తె, సీఎంఆర్ డైరక్టర్ మావూరి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసభరితంగా సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సనాతన సాంప్రదాయాలు తొణికిసలాడే తెలుగు లోగిళ్ళతో సంక్రాంతి శోభకు ఎమ్ వి పి కోలని, ఎస్ రాజ మహిళా కళాశాల విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. తెలుగు కట్టుబాట్లు మరిచిపో కూడదని పరికిణీలతో సాంప్రదాయబద్ధంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులను ఉద్దేశించి మా సంస్కృతి కళా పరిషత్ చైర్మన్ లక్ష్మి భార్గవి దువ్వాడ అన్నారు. ముగ్గులపోటీలతో కళాశాల ప్రాంగణం కొత్త శొభను అలంకరించుకుందని ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజకీయ నాయకులు రాజాన రమణి అన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం సంగీత విద్యార్థులు అఖిల,సత్యారాణి, తిరుపతి రావు సంప్రదాయ సంగీతాలపనతో ప్రాంగణానికి సంక్రాంతి శోభ తొణికిసలాడింది. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బంగారు చెవి దిద్దులు మొదటి బహుమతిగా, ఉత్తమ సాంప్రదాయ వస్త్రాలంకరణలో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు . ఆంధ్ర విశ్వవిద్యాలయం సంగీత అధ్యాపకురాలు డాక్టర్ పివీఎస్ లక్ష్మి శ్రీనివాస్ కు పి హెచ్ డి లభించిన సందర్భంగా విద్యార్థుల నడుమ ఘనమైన సన్మానం చేశారు. ఓర్పు ,నేర్పు, పట్టుదల ఉంటే ఏమైనా సాధించవచ్చు అనేందుకు తార్కాణంగా ఈ ఘనత ఆమె సాధించారని లక్ష్మీ భార్గవి అన్నారు. చిన్నారి మైత్రిక నాట్యం, ద్రౌపదిగా అభినయం, భక్తి రస గీతాలతో, విద్యార్థుల కేరింతల మధ్య ఎంతో ఉల్లాసంగా సంక్రాంతి వేడుకలు జరిగాయి.

ఆనందపురం ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ ప్రాంగణంలో



ఆనందపురం ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ ప్రాంగణం సంప్రదాయ బద్ధమైన సంక్రాంతి సంబరాలకు వేదికయ్యింది. ఈ వేడుకలను పాఠశాల ప్రొ. వైస్ ఛైర్మన్ రేవంత్ విశ్వనాథ్, కరస్పాండెంట్ సుమరేవంత్, పాఠశాల ప్రిన్సిపాల్ డా. ఈశ్వరిప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సంస్కృతిసంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రతిసంవత్సరం ఈ వేడుకలు పాఠశాలలో జరుపుతున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ విద్యార్థులు చేసిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దీనిలో భాగంగా భోగిమంటలు, చిన్న పిల్లలకు భోగి పళ్లు పోయడం, హరిదాసుల వేషధారణ ఆకట్టుకున్నాయి. సంక్రాంతి శోభను తెలిపే పాట, నృత్యం, విద్యార్థులను ఆనందింపచేశాయి. ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చలపతిలో సంక్రాంతి సంబరాలు



గాజువాకలో శ్రీ ఎ.బాలరెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న చలపతి విద్యా సంస్థనందు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి .ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా చలపతి విద్యా సంస్థల చైర్మన్ గారైన శ్రీ ఎ .బాల రెడ్డి గారు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ సర్వమత సమ్మేళనమే చలపతియని,విభిన్న సంస్కృతులు ఇక్కడ కనిపిస్తాయన్నారు. విద్యార్థులకు విద్యాభ్యాసంతోపాటు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు కూడా తెలియజెప్పే వేదిక చలపతి యని వివరించారు . భోగి ,పండుగ , కనుమ విశేషాలు తెలియజెప్పారు .తదనంతరం విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో, గొబ్బెమ్మ పాటలతో ఎంతో సంతోషాన్ని పంచారు. బొమ్మల కొలువు, సంక్రాంతి ముగ్గులతో చలపతి ఆవరణ చూసేవారికి కన్నుల పండగ చేసింది . ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు డీన్ శ్రీ కె. గణేష్ గారు,ప్రిన్సిపాల్ శ్రీమతి టి.లిలారత్న కుమారి, హెచ్.యం. శ్రీమతి యస్. దాక్షాయణి, ఎ.ఓ. ఆర్. శ్రీధర్ ఉపాధ్యాయ , ఉపాధ్యాయేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

అచ్యుతాపురం శ్రీ భవాని విద్యానికేతన్‌లో



అచ్యుతాపురం మండలం శ్రీ భవాని విద్యానికేతన్ పాఠశాల కైట్స్ విద్య విహార్ గాయత్రి ప్రేరణ సాయి శంకర్ ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు హరిదాసు వేషధారణలు చిన్నారుల నృత్యాలు రంగవల్లులతో పాఠశాలలో మైదానాలను పండగ సందడి తో నింపేశారు పూర్వీక లాంటి పల్లె గుడిసెలు పల్లె వాతావరణం భోగి మంటలు గాలిపటాలు ఎగురవేస్తూ పొంగల్ తయారీ చిన్నారిలతోపాటు ఉపాధ్యా యులలో సందడి వాతావరణం కనిపించింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు రామ్ కుమార్ రాధరాణి శ్రీలత. వెంకటలక్ష్మి శాంతి పద్మావతి కృష్ణవేణి చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎన్ కళాశాలలో...

మన ఆచార సాంప్రదాయాలను కట్టుబాట్లను బావితరాలకు తెలిసేవిదంగా కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ జీవి ప్రకాష్ తెలిపారు.నగరంలో ఏవిఎన్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గంగిరెద్దు, హరిదాసు, గొబ్బెమ్మలు, రంగవల్లులు, బోగిమంటలతో కళాశాల ప్రాంగణమంతా సండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థినులు లంగావోణీ, విద్యార్దులు పంచె కట్టులో పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఉపాద్యాయులు కూడా సాంప్రదాయదుస్తులతో అలరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసంవత్సరం ఈవేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. పెద్దలను గౌరవంచడం, పల్లె వాతావరణాన్ని ,సాంప్రదాయాలను తెలపడం తమ ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఈకార్యక్రమంలో అద్యాపకులు కృష్ణవేణి,ఎన్ రాధాకృష్ణ, ఎంఎస్ నాయుడు, రాంకుమార్ అదికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.







మాస్, యాక్షన్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ బోయపాటి శ్రీను. 'భద్ర' నుంచి 'జయ జానకి నాయక' వరకూ ఆయన కథల్లో కొండంత హీరోయిజం కనిపిస్తుంటుంది. కథానాయకుడ్ని ప్రేమించి, అభిమానుల్లో ఓ అభిమానిగా మారిపోయి సినిమాలు తీస్తుంటారాయన. అందుకే అవన్నీ వాణిజ్యపరంగా బాక్సాఫీసు దగ్గర మంచి విజయాల్ని అందుకుంటాయి. ఇప్పుడు రామ్‌చరణ్‌ని 'వినయ విధేయ రామ'గా చూపించారు. మరి బోయపాటి మాస్ హీరోగా చెర్రీ ఎలా కనిపించారు. సాఫ్ట్ టైటిల్‌తో వచ్చిన ఈ మాస్ సినిమా ఎలా ఉంది? ప్రతి నాయకుడిగా నటించిన వివేక్ ఒబెరాయ్ ఏవిధంగా మెప్పించారు?

కథేంటంటే: ఐదుగురు అన్నదమ్ములున్న (ప్రశాంత్, ఆర్యన్ రాజేష్, మధునందన్, రవివర్మ, రామ్ చరణ్) అందమైన ఫ్యామిలీలో అందరి కన్నా చిన్నవాడు రామ్ కొణిదెల. అతనంటే అందరికీ ఇష్టం. అలాగే కుటుంబం అంటే రామ్ కూడా చాలా ఇష్టం. రామ్ పెద్దన్న (ప్రశాంత్) విశాఖ ఎలక్షన్ కమిషనర్‌గా పనిచేస్తుంటాడు. అక్కడ జరిగే ఉప ఎన్నికల్లో పందెం పరశురాం (ముఖేష్ రుషి) అరాచకాలను రామ్ పెద్దన్న బయట పెడతాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరుగుతుంది. అది నచ్చని పరశురాం.. రామ్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తాడు. అందుకు బిహార్‌లో ఉన్న మున్నాభాయ్ (వివేక్ ఒబెరాయ్) రంగంలోకి దింపుతాడు. మున్నాభాయ్ వల్ల రామ్ కుటుంబానికి ఎలాంటి నష్టం జరిగింది? అన్నయ్యకు, తన కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని రామ్ ఎలా ఎదుర్కొన్నాడు? అన్నది తెరపై చూడాల్సిందే!

ఎలా ఉందంటే: ఈ చిత్రం రెండు ఛాయాల్లో సాగుతుంది. ఓ వైపు పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్‌గా సాగితే, మరోవైపు తన అన్నకు, కుటుంబానికి జరిగిన అన్యాయంపై ఒక తమ్ముడు చేసే పోరాటం ఇందులో కనిపిస్తుంది. బోయపాటి చిత్రాల్లో సహజంగా యాక్షన్ మోతాదు ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో కుటుంబ బంధాలు, అనుబంధాలను చూపిస్తారు. ఈసారి కూడా అదే ఫార్ములాను ఆయన ఎంచుకున్నారు. అయితే, ఈ సినిమా కోసం అవి రెండూ ఇంకాస్త పెరిగాయి. ఒక కుటుంబంలో అన్నావదినలు, వారి పిల్లల మధ్య ఎలాంటి వాతావరణం ఉంటుందో అదంతా తెరపై చాలా అందంగా, రిచ్‌గా చూపించారు. ఆయా సన్నివేశాలన్నీ ఒక హిందీ సినిమా చూసిన ఫీలింగ్ కలుగుతుంది. ప్రతి ఫ్రేమ్‌లోనూ పది, పదిహేను మంది కనపడతారు. ఇక యాక్షన్ ఎపిసోడ్లకు వచ్చేసరికి మరో స్థాయిలో చూపించే ప్రయత్నం చేశారు బోయపాటి. అటు ఫ్యామిలీ ఆడియన్స్‌కు, ఇటు మాస్ ప్రేక్షకులకు నచ్చేలా ఉండాలన్నది బోయపాటి ప్రయత్నంగా కనిపిస్తుంది. కియారా అద్వాణీతో కొన్ని సన్నివేశాలు, ఆఫీస్‌లో జరిగే ఎపిసోడ్లలో ఎంటర్‌టైన్‌మెంట్ అలరిస్తుంది. అయితే, ఈ యాక్షన్ ఎపిసోడ్ల మూలంగా కథ బాగా నలిగిపోయింది. కొన్ని యాక్షన్ సీక్వెన్స్ మధ్య కథను పేర్చుకుంటూ వెళ్లాడేమో అనిపిస్తుంది. బోయపాటి శైలిలోనే కథ ప్రారంభమై చాలా మాసీగా సాగుతుంది. హీరోయిజం ఎలివేట్ చేసే సన్నివేశాలు పతాక స్థాయిలో ఉంటాయి. యాక్షన్ సీక్వెన్స్ ముందు వచ్చే సన్నివేశాల్లో భావోద్వేగాలు బాగా పండించాడు. విరామం వరకూ ఈ సినిమాలో కథే ఉండదు. కానీ, దాని ముందు వచ్చే సన్నివేశాలు మాస్‌ను విపరీతంగా ఆకట్టుకుంటాయి. ద్వితీయార్ధమంతా రామ్.. మున్నాభాయ్‌ల పోరు కనపడుతుంది. దీంతో ఒకదాని తర్వాత మరొకటి వరుసగా యాక్షన్ ఎపిసోడ్లు వచ్చేస్తాయి. హింస, రక్తపాతం, హీరోయిజం మరోస్థాయిలో ఉంటాయి. యాక్షన్ కోసమే యాక్షన్ అన్నట్లు సెకండాఫ్ సాగుతుంది. ప్రథమార్ధంలో కనిపించే ఫ్యామిలీ డ్రామా, ఎమోషన్స్, లవ్ సీన్లు, ఫన్ ఇవేవీ కనిపించవు.అయితే, హీరోయిజం ఎలివేట్ చేయడంలో బోయపాటి తన మార్కును మరోసారి చూపించాడు. రామ్‌చరణ్‌లో ఫైటర్‌ను చూడాలంటే ఈ సినిమా తప్పకుండా చూడాల్సిందే!

బాలీవుడ్ నుంచి వివేక్‌ను తీసుకొచ్చినందుకు తన పాత్రకు న్యాయం చేశాడు. సినిమాలోని కొన్ని సన్నివేశాల్లో విలన్ డామినేషన్ కనపడటం బోయపాటి స్టైల్. అదే ఈ సినిమాలోనూ కొనసాగింది. దేవిశ్రీ ప్రసాద్ పాటలు మాస్‌కు నచ్చేలా ఉన్నాయి. పాటల్లో సాహిత్యం, బీట్ కన్నా రామ్ చరణ్ స్టెప్‌లు అభిమానులను మెప్పిస్తాయి. రంగస్థలంలో పెద్దగా స్టెప్‌లు వేసే అవకాశం రాని చెర్రీ ఇందులో ఆ లోటు తీర్చుకున్నాడు. సంభాషణల్లో పదునుంది. రామ్ కొ..ణి..దె..ల.. అంటూ చెప్పే డైలాగ్‌లు మాస్‌కు బాగా నచ్చుతాయి. కథకుడిగా బోయపాటి.. రామ్‌కు సరిపోయే కథను మాత్రం ఎంచుకోలేకపోయాడనిపిస్తుంది. సినిమా మొత్తం ఫక్తు కమర్షియల్ ఎలిమెంట్స్‌తోనే సాగుతుంది. పాట.. ఫైటూ.. పాట.. ఫైటూ అన్నట్లు సినిమా సాగుతుంది.

కృష్ణలీలలు ఆద్యంతం నయనానందం

ముగిసిన సురభి నాటకోత్సవాలు... మైమరచిన నాటక ప్రియులు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కారాగారంలో జన్మించి, నడిరాత్రి యము నను దాటి,రేపల్లెలో యదునందనుడిగా అవతరించి, బాల్యచేష్టలతో ఎల్లవారినీ మురిపించిన ముద్దుల గోపబాలుడు చిన్నికృష్ణుడి లీలలు ఇప్పటికీ నిత్య స్మరణీయాలు. ఆ మధుర గాథలను రంగస్థలంపై శ్రీకృష్ణ లీలలుగా సురభి సంస్థ ఆవిష్కరించింది. కంసునికి తన చెల్లెలైన దేవకీ సంతానం వల్ల మరణ గండమని అశరీరవాణి, నారదుడు చెప్పడంతో దేవకీ వసుదేవులను చెరసాలలో బంధించి వారికి జన్మించిన శిశువులను సంహరించేవాడు. అలా ఏడుగురు బిడ్డలను హతమార్చిన కంసుడు ఎనిమిదవ గర్భ శిశువుగా జన్మించిన శిశువువల్ల తనకేమీ ప్రమాదం లేదని భావిస్తాడు. కానీ ఎనిమిదవ శిశువుగా జన్మించిన శిశువును రాత్రి రాత్రే రేపల్లె తరలిస్తాడు వసుదేవుడు. ఆ తరువాత జరిగిన కాళియమర్దనం, పూతకి అనే రాక్షసి మరణం, ఇటువంటి ఘట్టాలు ఆద్యంతం ఆసక్తి కల్గిస్తాయి. చివరకు శ్రీకృష్ణుడు కంసుని సంహరించి తన తల్లిదండ్రులను చెరనుంచి విడిపిస్తాడు. ఇటువంటి చిన్నికృష్ణుని లీలలను ఇతివృత్తంగా తీసుకుని రక్తి కట్టించిన నాటకం శ్రీకృష్ణలీలలు. బాలల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరిని అద్భుత నటనాచాతుర్యంతో అలరించారు. సినిమా సెట్టింగ్స్‌ను తలదన్నే రీతిలో ఈనాటకం చూపరుల కరతాళ ధ్వనులను అందుకుంది. సురభి నాటకోత్సవాల్లో భాగంగా గురువారం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో రంగసాయి నాటక సంఘం అధ్యక్షుడు బాదంగీర్‌సాయి నేతృత్వంలో ప్రదర్శించబడిన నాటకాన్ని తిలకించడానికి అసంఖ్యాక నాటక ప్రియులు తరలివచ్చారు. నాటకోత్సవాలు ముగిసిన సందర్భంగా బాదంగీర్‌సాయి మాట్లాడుతూ శ్రీనివాసకళ్యాణం, పాతాళభైరవి, మాయాబజార్, శ్రీకృష్ణలీలలు నాటకాలను గత నాలుగురోజులుగా బహు హృద్యంగా ప్రదర్శితమయ్యాయన్నారు. ప్రదర్శనలకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909